


A Registered Telugu Christian Newspaper
R.N.I. No.: APTEL / 2004 / 13923
Being Circulated Around the World Among Telugu Christians

# క్రైస్తవ సమాజం

THE CHRISTIAN SOCIETY

సమగ్ర తెలుగు క్రైస్తవ సమాచార వార పత్రిక

ఎడిటర్ & పబ్లిషర్ : వేపూరి శ్యామ్ సుధాకర్ | పేజీలు : 12 | సంపుటి : 5 | సంచిక : 227-228

# ప్రచార లోపం మైనారిటీ విభాగానికి శాపం

## తూతూ మంత్రంగా జరిగిన మైనారిటీ సంక్షేమ దినోత్సవ వేడుక

## దివంగత నేత వైయస్ పేరు ప్రస్థావించకపోవడం విడ్డూరం

డి. ఉదయ భాస్కర్, ప్రత్యేక ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం', ఏలూరు, ప||గో||జిల్లా

ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా కేంద్ర మైన ఏలూరులో నిర్వహించిన మైనారిటీ సంక్షేమ దినోత్సవానికి ప్రచార లోపమో, ఆ శాఖ అధికారుల నిర్లక్ష్యమో తెలియదు గాని చాలా మంది హాజరు కాలేదు. కేవలం బాలబాలికలు మాత్రమే ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు తప్ప క్రిస్టియన్ మైనారిటీ నాయకులు, ముస్లిం సోదరులు, క్రైస్తవ పాఠశాలల నిర్వహకులు గాని హాజరు కాలేకపోవడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తాయి. దివంగత ముఖ్యమంత్రి డా|| వైయస్ రాజశేఖరరెడ్డి క్రైస్తవుల అభివృద్ధిని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన క్రిస్టియన్ మైనారిటీ కార్పోరేషన్ ప్రచార లోపంతో వెనుకబడిపోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ కార్పోరేషన్ కార్యకలాపాలు పూర్తి స్థాయిలో ప్రజలకు తెలియడంలేదని, ఆ సంస్థ ద్వారా అమలు జరిగే సంక్షేమ పథకాలు అర్హులైన క్రైస్తవ సోదరులకు ఎవరికీ అందడం లేదనే విమర్శలు రాష్ట్ర వ్యాప్తంగా వినవస్తున్నాయి. పోనీ ఈ సంస్థకు జిల్లా స్థాయిలో కమిటీలు, గౌరవ సలహా సభ్యులు ఉన్నా వారి పనితీరు కూడా అంతంతమాత్రంగానే వుందని, అసలు క్రైస్తవులకు ఇలాంటి కార్పోరేషన్ అనేది ఉందా అనే విషయం గ్రామీణ ప్రాంతాల్లోని చాలా మంది క్రైస్తవులకు నేటికీ తెలియకపోవడం సోచనీయం అని ఎంతో మంది సంఘ నాయకులు వ్యాఖ్యానించడం గమనార్హం. భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం సంక్షేమ దినంగా ప్రకటించింది. ముస్లింలు, క్రైస్తవులకు సంబంధించి మైనారిటీ కార్పోరేషన్‌లు ఉండడంతో ఇదే రోజు ఇరు మతాలు కలసి ఈ సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. మహానుభావుల ఆశయాలను వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారి ఉన్నత భావాలను నేటి యువతీ యువకులు అందించడం గొప్ప విషయమే అయితే, క్రిస్టియన్ మైనారిటీ విభాగాన్ని స్థాపించిన దివంగత నేత డా|| వైయస్ రాజశేఖరరెడ్డిని కూడా ఈ సంక్షేమ దినోత్సవం నాడు గుర్తు చేసుకోవలసిన అవసరం ఎంతో వుంది. (మిగతా 5లో)


సభనుద్దేశించి మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ వెంకట రామిరెడ్డి


మైనారిటీ దినోత్సవంలో పాల్గొన్న వివిధ పాఠశాలల బాలబాలికలు

## దైవ సేవకులకు శుభవార్త!!

## క్రైస్తవ వివాహాలు చేయుటకు అతి తక్కువ ఖర్చుతో అధికార పత్రాలు

క్రైస్తవ వివాహాలు చేయుటకు 'వివాహ అధికార పత్రాలు' పొందుకోవాలని ఆశతో ఎదురు చూస్తున్న వారికి శుభవార్త! నూతన సంవత్సరంలో త్వరలోనే సామాన్య, పేద క్రైస్తవ పాస్టర్లకు ఏమాత్రం భారం లేకుండా, నామమాత్రపు ఫీజులతో అందివ్వనున్నట్లు 'ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్' (ఎఐసిసి) పశ్చిమగోదావరి జిల్లా విభాగం తెలిపింది. అదే విధంగా పాస్టర్లు, రెవరెండ్లు, బిషప్పులు, బి.డి., బి.టిహెచ్., డాక్టరేట్లు అంటూ ప్రతి దానికి రేట్లు కట్టి సొమ్ము చేసుకుంటూ వ్యాపార ధోరణితో పాస్టర్లకు కుచ్చుటోపీ తగిలిస్తున్న కుహనా సంస్థల మోసాలలో చిక్కుకొని సొమ్మును, విలువైన కాలాన్ని వృధా చేసుకోవద్దని అటువంటి ప్రోత్సహకాలను ఎఐసిసి ఉచితంగా అందజేస్తోందని, అమెరికా ప్రభుత్వంచే గుర్తించబడిన అంతర్జాతీయ సంస్థల నుండి ఎఐసిసి ఇటువంటి ప్రోత్సాహకాలను క్రైస్తవ సంఘ అభివృద్ధి నిమిత్తం ఎంతో పకడ్బందీగా నిర్వహించి డబ్బుకోసం అమ్ముడు పోకుండా విలువలకు ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. కనుక అర్హులైన ప్రతి ఒక్కరు ఎఐసిసి సేవలను వినియోగించుకోవాలని (మిగతా 4లో...)





**అ**వును. మీరు చూస్తున్నది నిజమే అవి బొమ్మలు కాదు నిజమైన, అసలుసిసలైన విష నాగుపాములే. ఒక్క పామును చూస్తేనే హడలెత్తిపోతారు చాలా మంది. మరి ఎవరీ పెద్ద మనిషి ఇలా తీరుబడిగా ఇన్ని పాములతో సమావేశ మయ్యాడేంటని ఆశ్చర్యపోతున్నారా! ఆశ్చర్యపోకండి విషయం తెలుసుకోడానికి 4వ పేజీలోకెళ్ళండి.






# కళ్యాణ వేదిక

*Marriage is honourable in all* Heb. 13:4

## వధువు కావలెను

| వరుని వివరములకు : (9666720345, 9951541038) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 27 | వయస్సు : 22+ |
| ఎత్తు : 5'.7" | ఎత్తు : 5'.2"+ |
| రంగు : చామన చాయ | రంగు : ఎరుపు/చామన చాయ |
| విద్య : B.A.,B.Th.,B.D | విద్య : డిగ్రీ/ థియోలాజికల్ స్టడీ అయినా సరే |
| ఉద్యోగం : Own Ministry and Own English Medium School | ఉద్యోగం : దైవ సేవకులు/ సేవ పట్ల ఆసక్తి ఉండాలి |
| కులము : మాల(క్రిస్టియన్) | కులము : పట్టింపు లేదు |

| వరుని వివరములకు : (08978787789,09963747999) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 33 | వయస్సు : 30+ |
| ఎత్తు : 5'.6" | ఎత్తు : 5'.4"-5'.5" |
| రంగు : Fair | రంగు : Fair |
| విద్య : DME, BE-Mech | విద్య : Equilent or MBA / B.Sc,B.Ed., |
| ఉద్యోగం : Manager in Private Limited | ఉద్యోగం : Suitable |
| కులము : Coverted Christian (Born Again) | కులము : Coverted Christian (Born Again)- Kshatrya, Kammas, Patnaikas, Brahmin ect. |

| వరుని వివరములకు : (9393988586) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 30 | వయస్సు : 23+ |
| ఎత్తు : 5'.8" | ఎత్తు : 5'.2"+ |
| రంగు : ఎరుపు | రంగు : ఎరుపు |
| విద్య : M.Sc., (Computers) | విద్య : M.Sc., (Comp.)/M.C.A/B.Tech |
| ఉద్యోగం : Software Engeneer, working in Vietnam | ఉద్యోగం : -- |
| కులము : బి.సి(సి) మాల | కులము : క్రిస్టియన్ (మాల) |

| వరుని వివరములకు : (9849401080) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 26 | వయస్సు : 22/23 |
| ఎత్తు : 5'.6" | ఎత్తు : 5'.1"+ |
| రంగు : Fair | రంగు : Fair |
| విద్య : M.B.A | విద్య : B.A/B.Com/B.Sc |
| ఉద్యోగం : Director, Educational Institutions | ఉద్యోగం : -- |
| కులము : క్రిస్టియన్ (మాల) | కులము : క్రిస్టియన్ (మాల) |

| వరుని వివరములకు : (9949985776) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 27 | వయస్సు : 21+ |
| ఎత్తు : 5'.7" | ఎత్తు : 5'.3"+ |
| రంగు : ఎరుపు | రంగు : ఎరుపు |
| విద్య : Diploma in Engineering | విద్య : ఏదేని డిగ్రీ |
| ఉద్యోగం : స్వంత వ్యాపారం (ఉద్యోగం అవసరం లేదు) | ఉద్యోగం : -- |
| కులము : పద్మశాలి(క్రిస్టియన్) | కులము : -- |

| వరుని వివరములకు : (9848403717) | వధువు నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 28 | వయస్సు : 25+ |
| ఎత్తు : 6'.0" | ఎత్తు : 5'.4"+ |
| రంగు : చామన చాయ | రంగు : ఎరుపు |
| విద్య : M.C.A | విద్య : ఏదేని పీజీ |
| ఉద్యోగం : సాఫ్టవేర్ ఇంజనీర్ | ఉద్యోగం : -- |
| కులము : నాయీ బ్రాహ్మణ(క్రిస్టియన్) | కులము : నాయీ బ్రాహ్మణ(క్రిస్టియన్) |

## వరుడు కావలెను

| వధువు వివరములకు : (9866734250, 9491718283) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 29 | వయస్సు : 30+ |
| ఎత్తు : 5'.3" | ఎత్తు : 5'.4+ |
| రంగు : చామన చాయ | రంగు : -- |
| విద్య : B.Sc., Diploma in Computers | విద్య : ఏదైనా డిగ్రీ/థియోలాజికల్ స్టడీ |
| ఉద్యోగం : ప్రైవేటు స్కూల్ టీచర్ | ఉద్యోగం : దైవసేవకులు/సేవ పట్ల ఆసక్తి గలవారు |
| కులము : మాదిగ (క్రిస్టియన్) | కులము : మాదిగ (క్రిస్టియన్) |

| వధువు వివరములకు : (9966165620, 9290586658) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 27 | వయస్సు : 28+ |
| ఎత్తు : 4'.9" | ఎత్తు : 5'+ |
| రంగు : ఫెయిర్ | రంగు : -- |
| విద్య : M.Tech | విద్య : MCA or M.Tech., |
| ఉద్యోగం : Asst. Proffessor in Engeneering College, HYD | ఉద్యోగం : ఏదైనా మంచి ప్రొఫెషన్ |
| కులము : మాదిగ (క్రిస్టియన్) | కులము : మాదిగ (క్రిస్టియన్) |

| వధువు వివరములకు : (9704158507, 040 27630068) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 28 | వయస్సు : 29+ |
| ఎత్తు : 5'.4" | ఎత్తు : 5'.4"+ |
| రంగు : ఫెయిర్ | రంగు : -- |
| విద్య : BHMS | విద్య : MBBS |
| ఉద్యోగం : Private Practice | ఉద్యోగం : సేవాదృక్పధం కలిగిన వైద్యులైవుండాలి |
| కులము : క్రిస్టియన్ | కులము : క్రిస్టియన్ |

| వధువు వివరములకు : (08814-276998, 9949134831) | వరుని నుండి ఆశిస్తున్న అర్హతలు : |
|---|---|
| వయస్సు : 35 | వయస్సు : 35+ |
| ఎత్తు : 5'.3" | ఎత్తు : 5'.4"+ |
| రంగు : చామన చాయ | రంగు : -- |
| విద్య : M.A., B.Ed., | విద్య : Any Prost Graduation |
| ఉద్యోగం : Employee in Aided High School | ఉద్యోగం : ప్రైవేట్/గవర్నమెంట్ |
| కులము : బి.సి (సి) ఆదియాంధ్ర క్రిస్టియన్ (మాదిగ) | కులము : బి.సి(సి) (ఆదియాంధ్ర క్రిస్టియన్) |

మీ పిల్లల వివరాలు పై విధంగా 'క్రైస్తవ సమాజం' కు తెలియజేయండి. మీరు పత్రిక చందాదారులైయుండి, రూ.50/- ప్రచురణ ఖర్చుల నిమిత్తం పపించండి. సుళువైన మార్గంలో మంచి సమాచారం అందుకోండి.

అడ్రస్ : కళ్యాణవేదిక, C/O. 'క్రైస్తవ సమాజం', 11-6-26/1, గాంధీనగర్-2, నర్సాపురం-534 275, ప॥గో॥జిల్లా

## 2011లో ప్రారంభం కానున్న

# 'యేసే పరిష్కారం' టి.వి ప్రసారాలు

2011లో ప్రారంభమయ్యే 'యేసే పరిష్కారం' 24గంటల టెలివిజన్ చానల్ కొరకు కార్యక్రమాలు రికార్డ్ చేసే ప్రక్రియ ముమ్మరంగా జరుగుతోంది. నవంబరు 1వ తేదిన స్థానిక బెరాకా చర్చిలో ప్రార్థనాపూర్వకంగా దైవజనుల సమక్షంలో ఈ రికార్డింగ్ ప్రక్రియ ప్రారంభించబడిందని వ్యవస్థాపకులు కారుపాటి శాంతిసాగర్ చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేరుగాంచిన 250మంది ప్రముఖ దైవజనుల ప్రసంగాలను రికార్డింగ్ చేసే పనిలో ఉన్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 24 గంటలు నిరాటంకంగా ఈ కార్యక్రమాలు త్వరలో ప్రసారం కానున్నాయని వారు ఒక ప్రకటనలో తెలిపారు. అనేక మంది ప్రముఖుల ప్రసంగాలతోబాటు అనేక అంశాలపై ఆసక్తిని రేకెత్తించే చర్చా కార్యక్రమాలు, ప్రత్యేక సంగీత కార్యక్రమాలు, చిన్న బిడ్డలు, యౌవనస్తులు, స్త్రీల కొరకు ప్రత్యేక కార్యక్రమాలు అత్యంత ఆశీర్వాదకరంగా రూపొందిచనున్నట్లు శాంతి సాగర్ తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ ప్రసారాల కొరకు ప్రార్థించాలని ఆయన కోరారు.

క్రైస్తవ సమాజం
THE CHRISTIAN SOCIETY
సమగ్ర తెలుగు క్రైస్తవ సమాచార వార పత్రిక

ఆయా జిల్లాల్లో, మండలాల్లో పనిచేయుటకు ప్రతినిధులు కావలెను

మరిన్ని వివరాలకు : 99630 69484

# సేవపై, క్రైస్తవ సంఘంపై రాజకీయ ప్రభావం పడకుండా జాగ్రత్తపడాలి

## రాజకీయ సంబంధులు ప్రత్యక్ష సేవలో పాల్గొనడం సంఘానికి అనర్థం

### 'క్రైస్తవ సమాజం'తో చర్చ్ ఆఫ్ క్రైస్ట్ అధినేత బొంతు ధనరాజ్

**అమలాపురం**(తూ॥గో॥జిల్లా) : దేశంలోను, రాష్ట్రంలోను రాజకీయ కుటుంబాలకు చెందిన కొందరు వ్యక్తులు ప్రజల్లోకి వచ్చి హంగు ఆర్భాటాలతో వేదికలెక్కి ప్రసంగాలు చేయడం వల్ల పెద్దగా ప్రయోజనం లేకపోగా వారి హంగు ఆర్భాటాలకు క్రైస్తవ సమాజం ఎంతగానో నష్టపోతోందని, అటు ఆధ్యాత్మిక ప్రయోజనం పెద్దగా లేకపోగా ఇటు సామాజికంగాగాని ఆర్థికంగా గాని క్రైస్తవ సంఘానికి ఎటువంటి ప్రయోజనం చేకూరడం లేదని 'చర్చ్ ఆఫ్ క్రైస్ట్' అధినేత సహో॥ బొంతు ధనరాజ్ (అమలాపురం) తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. రాజకీయ పలుకుబడి, అండ ఉండి, రాజకీయ కుటుంబాలకు చెందినవారు ఈ విధానంలో సేవ చేయడం కంటే క్రైస్తవ



సంఘాభివృద్ధికి అవసరమైన చట్టాలు, వనరులు, నిధులు, సహకారం అందించే కార్యక్రమాలు చేపడితే ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ఏ విధమైన రిజర్వేషన్లు, రాయితీలు లేక క్రైస్తవ సంఘం ఎంతో వెనుకబాటును అనుభవిస్తోందని ఆ దిశగా వారు తమ సేవలందిస్తే సార్థకత ఉంటుందని, సమృద్ధిగా వాక్యం బోధించడానికి అనేక మంది అనుభవజ్ఞులైన దైవ సేవకులు క్రైస్తవ సంఘానికి ఏమీ కొదువగాలేరని వారిని వాక్య ప్రకటనకు వాడుకొని ప్రోత్సహించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా రాజకీయ కుటుంబాలకు చెందిన వారు సేవలో ప్రత్యక్షంగా పాల్గొనడం వల్ల అనేక సార్లు రాజకీయాల ప్రభావం క్రైస్తవ సంఘం మీద పడి అనేక అనర్థాలకు దారితీస్తోందని, క్రైస్తవ సంఘం కలుషితమౌతోందని వారు ఆవేదన వ్యక్తం చేసారు.

## తెలిసీ తెలియని బోధలు ప్రమాదకరం

# బోధకులకు తప్పనిసరిగా శిక్షణ అవసరం

### ఫస్ట్ బాప్టిస్ట్ చర్చి వ్యవస్థాపక అధ్యక్షులు రెవరెండ్ డా॥ స్వతంత్రకుమార్

*లయన్ జానీ రాయ్, ప్రత్యేక ప్రతినిధి 'క్రైస్తవ సమాజం', రాజమండ్రి, తూ॥గో॥జిల్లా*

**రాజమండ్రి**(తూ॥గో॥జిల్లా) : ఫస్ట్ బాప్టిస్ట్ చర్చి కేంపస్‌లో రెండ్రోజుల పాస్టర్ల సదస్సు ఫస్ట్ బాప్టిస్ట్ చర్చి వ్యవస్థాపకాధ్యక్షులు, సీనియర్ పాస్టర్ రెవ. డా॥ స్వతంత్ర కుమార్ నిర్వహించారు. నవంబరు17,18 తేదిలలో జరిగిన ఈ ప్రత్యేక క్లాసుల్లో భార్య భర్తలిరువురూ పాల్గొన్నారు.

సువార్త ప్రకటించుట, క్రైస్తవ కుటుంబం, క్రైస్తవ నాయకత్వం మొదలగు ప్రాముఖ్యమైన అంశాలపై ఈ తరగతులు నిర్వహించారు. రెవ. డా॥ స్వతంత్ర కుమార్ మాట్లాడుతూ ఈ రెండ్రోజుల తరగతులకు వచ్చినవారు ఎంతో విలువైన అంశాలను నేర్చుకున్నారనీ, తెలిసీ తెలియని బోధలు ఎక్కువైపోతున్న నేటి దినాల్లో ఇలాంటి తరగతుల నిర్వహణ సంఘానికి, సంఘ నాయకులకు ఎంతో అవసరమని భావిస్తున్నామన్నారు.

# రోగుల సేవంటే యేసయ్యను ఆరాధించడమే : బ్రదర్ యండబ్ల్యు జోబ్

*రెవ. రత్నం ఫ్రాన్సిస్, విజయవాడ, కృష్ణా జిల్లా*

**విజయవాడ**(పూర్ణానందపేట) : రోగులకు సేవ చేయడమంటే యేసయ్యను ఆరాధించడమేనని బ్రదర్ యండబ్ల్యు జోబ్ అన్నారు. బిఎస్సీ నర్సింగ్ నాలుగున్నర సంవత్సరాలు పూర్తిచేసుకుని విధి నిర్వహణలకు వెళ్తున్న విద్యార్థినులకు హెబ్రోను ప్రార్థనా మందిరంలో ఎఐసిసి మరియు హెబ్రోన్ సంఘాల ఆధ్వర్యంలో నవంబరు 11వ తేది గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కృష్ణా జిల్లా ఎఐసిసి ప్రెసిడెంట్ మరియు సీనియర్ పాస్టర్ యండబ్ల్యు జోబ్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థినులను ఆత్మీయంగా పెంచి పెద్ద చేసిన ఆయన వారి శిక్షణ ముగింపు సందర్భంగా ఈ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పరచి వారికి కొన్ని వాక్య హెచ్చరికలు చేశారు. మదర్ థెరిస్సాలా, ఫ్లారెన్స్ నైటింగేల్‌లా సేవా భారం కలిగి,రిబ్కా వలే పవిత్రత, ప్రేమ, భారం,భాధ్యత కలిగి,రోగులకు సేవ చెయ్యాలని ఉద్భోధించి, విద్యార్థినులను ఆశీర్వదించారు. వీరి చదువులకు డా॥ తట్టి అర్జునరావు, రమణారెడ్డి విశేష కృషిచేశారని వక్తలు కొనియాడారు. బ్రదర్ యండబ్ల్యు జోబ్‌తోబాటు ఎ.ఓ దానయ్య, సంఘపెద్దలు కలసి విద్యార్థినులకు ఘన వీడ్కోలు మరియు మంచి ఆతిధ్యమిచ్చి పంపించారు.

'జీవజలములు' రేడియో పరిచర్యల తెలుగు క్రైస్తవ వెబ్‌సైట్‌ను దర్శించండి : www.jeevajalamulu.hpage.com




# జెండాలు, ఎజెండాలు మారిపోవాలి

క్రిస్మస్. రక్షించబడిన ప్రతి ఒక్కరు తమ రక్షకుని జన్మను జ్ఞాపకం చేసుకొని కృతజ్ఞత చెల్లించి ప్రత్యేకంగా ఆరాధించి, ఆనందించే రోజు. అంత మాత్రమే కాదు క్రీస్తు జన్మను, క్రీస్తు ప్రేమను క్రైస్తవేతరులకు తెలిపే ఒక అద్భుతమైన సందర్భం, అవకాశం కూడా. క్రిస్మస్ పేరుతో ఏ కార్యక్రమం జరిగినా క్రీస్తుకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చితీరాల్సిన సమయం, సందర్భం. అక్కడ పాడే పాట, ఆడే మాట, చేసే పని, ప్రతి కదలిక క్రీస్తును ప్రదర్శించాల్సిందే. క్రీస్తు వైపు ప్రజల మనస్సులు తిప్పాల్సిందే. అప్పడే అది క్రిస్మస్ అనిపించుకుంటుంది. పది మందికీ ఆశీర్వాదకరంగా ఉంటుంది. అప్పడే మన కనీస ధర్మం నెరవేర్చినట్టౌతుంది.

కానీ నేడు ఏ వూళ్ళోకెళ్ళినా, ఏ క్రిస్మస్ దర్శించినా కేవలం కాగితాల పైనా, ఫ్లెక్స్ బ్యానర్లపైన క్రిస్మస్ అనే పదం కనబడుతోంది. కాని, జరిగే కార్యక్రమాల్లో, చేసే ప్రసంగాల్లో క్రీస్తును వెతుక్కోవలసి వస్తోంది. వ్యక్తిగత ఎజెండాలు (వ్యక్తుల పరపతి పెంచుకోవడానికి, సత్తా చూపించుకోడానికి, జన బలం చాటుకోడానికి, వర్గ బలాలు చాటుకోడానికి), జెండాలు (రాజకీయ పార్టీల నాయకుల దృష్టిలో పడడానికి, వారి ముందు వర్గ బలం, జనబలం చాటుకోడానికి, వారిని సంతృప్తిపరచడానికి) నేడు అనేకులకు క్రిస్మస్ వేదికవుతోంది. మరి కొంత మందికిది జనాల దగ్గర సొమ్ములు దండుకోడానికి మంచి తరుణంగా కూడా వుంది. రానురాను క్రిస్మస్ క్రీస్తుకోసం కాక గ్రూపుల కోసం, సామాజిక వర్గాల ఆదిపత్యాల ప్రదర్శన కోసం, బలాబలాలు ప్రదర్శించుకునే ఓ సందర్భంలా మారి పోయినా ఆశ్చర్యపోనక్కరలేదు.

ఇదిలా వుంటే ఈ దరిద్రానికి వంత పాడే నాయకులే తప్ప ఇది తప్ప అని ఖండించే నాధుడే క్రైస్తవ సమాజంలో కరువవ్వడం అత్యంత దయనీయమైన స్థితి. దేవుడు చూస్తున్నాడనే భయం, భక్తి సంగతి అటుంచి కనీసం ఇతర ప్రజల్లో వున్న నీతి నిజాయితీలు మన నాయకుల్లో కరువవ్వడం యావత్ క్రైస్తవులు తల దించుకోవలసిన విషయమే. సామాజిక వర్గాలకు, సమాజంలోని హెచ్చు తగ్గులకు అతీతంగా తప్పను తప్పగా ఖడించే దమ్మున్న నాయకులు క్రైస్తవ సమాజంలో ఇంచుమించు లేరంటే సిగ్గుచేటు.

దేవుని భయం యువతలో నూరిపొయ్యాల్సిన పెద్దలు నేడు కుల వెతుకులాటలు, వర్గపోరాటాలు నేర్పిస్తూ క్రైస్తవ యువత భవిష్యత్తును నిలువునా నాశనం చేస్తున్నారు. వారి స్వార్థ ప్రయోజనాలకోసం, పంతాలు పట్టింపుల కోసం క్రిస్మస్ లాంటి పవిత్ర సందర్భాలను సహితం వదిలిపెట్టడం లేదు. పరిస్థితి ఎంత దిగజారిందంటే వేసుకునే కరపత్రాలలో ఎవరి పేరు పైనుండాలి ఎవరి పేరు కిందుండాలి, ఒక కార్యక్రమానికి అధ్యక్షత వహించే విషయంలో చివరికి శుభాకాంక్షలు చెప్పే విషయంలో సహితం ఈ చౌకబారు కుల రాజకీయం ఎంతో కీలక పాత్ర పోషిస్తోందంటే అంతకన్నా దరిద్రం మనకింకేముంది. ఒకరికంటే ఒకరు యోగ్యులని ఎంచుకోమని, ఒకరిని ఒకరు గౌరవించుకోమని బైబిలు గ్రంథం తేటగా తెలియజేస్తుంటే తమ్మును తామే హెచ్చించుకునే కుచ్చిత నీతికి తెరలు లేపుతున్న మన పెద్దలు వచ్చే తరాన్ని ఎంతగా దిగజారుస్తున్నారో, క్రైస్తవ్యానికి, క్రీస్తు సంఘానికి ఎంతగా తూట్లు పొడుస్తున్నారో, ఎంత పాతకాన్ని మూటగట్టుకుంటున్నారో అర్థం చేసుకొని, హెచ్చరించినా సరిచేసుకోలేని వారి ఆత్మీయ గ్రుడ్డితనానికి, సంకుచితత్వానికి వేదనతో సోదరుల అంతాన్ని ఊహించుకొని బాధపడడం తప్ప ఏమీ చెయ్యలేని పరిస్థితి. కనీసం 2010 చివరిలోనైనా ఇది చివరిహెచ్చరికగా భావించి తమ్మును తాము సరిచేసుకుని సొంత ఎజెండాలను, చెత్త చేష్టలకు అంతం పలికి క్రీస్తు ఒక్కడే మన అందరి ఎజెండాగా, జెండాగా చేసుకుంటే ఎంతో ఆశీర్వాదం. ఆత్మకు శాంతి.

క్రిస్మస్ ఆనందం మీ సొంతం కావాలని ఆశిస్తూ...

చదవండి : రోమా 12: 2-12, ఫిలిప్పీ 3: 7-21, మత్తయి 20:21-28, ఫిలిప్పీ 2: 5-11




## అర్ధ శతాబ్దం పైబడి ప్రపంచ వ్యాప్తంగా సువార్త ప్రకటిస్తున్న 87 ఏళ్ళ ఆస్బర్న్

### మధురైలో జరిగే 'ఇండియా పీస్ ఫెస్టివల్'కు రాక

ప్రపంచ ప్రఖ్యాత సువార్తికుడు, ఆస్బర్న్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు డా॥ టిఎల్ ఆస్బర్న్ ఆయన సతీమణి డా॥ డైజీ ఆస్బర్న్‌తో కలసి ప్రప్రథమంగా 1945 లో భారత దేశానికి వచ్చారు. వారి ప్రప్రథమ మిషన్ ఫీల్డ్ కూడా భారత దేశమే.

1961లో వారు మన దేశంలోని లక్నో మరియు మధురైని దర్శించారు. మధురైలో జరిగిన దేవుని అద్భుత శక్తి ఆయన ద్వారా ప్రత్యక్షమవ్వగా వేలాది మంది ప్రభువును తమ స్వంతరక్షకు నిగా అంగీకరించారు. ఆ సభల్లోనే ప్రముఖ దైవజనులు డా॥ డిజియస్ దినకరన్ ప్రభువుకు తన జీవితాన్ని సమర్పించుకొని తీర్మానం చేసుకున్నారు. ప్రభువైన యేసు క్రీస్తు భూమిపై సంచరించిన దినాల్లో జరిగిన అద్భుతాల మాదిరిగా ఆ సభల్లో జరగడం కళ్ళారా చూచిన దినకరన్ తనను కూడా అలాంటి శక్తిమంతునిగా చేయుమని దేవుని ప్రార్థిం చారు.



1992లో ఆస్బర్న్ దంపతులు మన హైదరాబాద్ నగరానికి వచ్చారు. అక్కడ కూడా వేలాది మంది నిజ రక్షకుడైన క్రీస్తును అంగీకరించారు. పుట్టుకతో కుంటివాడైన ఒక బిక్షగాడు హైదరాబాద్ సభలలో అక్కడిక్కడే లేచి నిలబడడంతో జనులు ఆ అద్భుతాన్ని కళ్ళారా చూచి దేవుని మహిమపరిచారు. 1961లో ముంబయిలో జరిగిన సభలలో స్వస్థచిత్తుడైన ఓ కుష్టురోగి తన జీవితాన్ని మార్చుకొని దైవ సేవకు సమర్పించుకొని దేవుని సేవకుడుగా మారి 1992లో హైదరాబాద్‌కు వచ్చి ఆస్బర్న్‌కు కనబడి సాక్ష్యమిచ్చాడు. ఇలా వందలాది వేలాది స్వస్థతలు దేవుడు ఆస్బర్న్ ద్వారా జరిగించడమే కాకుండా ఆయన సేవ ద్వారా రక్షించబడిన అనేకులు ఎంతో గొప్ప సేవకులుగా ప్రపంచ వ్యాప్తంగా వాడబడుతున్నారు.

87 ఏళ్ళ వయస్సులోను అదే సేవా స్ఫూర్తితో, దృఢ సంకల్పంతో 2011లో 20 వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి మధురైలో 2011 జనవరి 20 నుండి ఫిబ్రవరి 5వ తేది వరకు జరిగే 'ఇండియా పీస్ ఫెస్టివల్'లో పరిచర్య చేయడానికి వస్తున్నారు. అర్ధ శతాబ్దం పైబడి సుమారు 80 దేశాలలో లక్షలాదిమందికి సువార్తను ప్రకటిస్తూ ముందుకు సాగుతున్నారు ఆస్బర్న్.

తన యౌవనప్రాయం నుండి ఆస్బర్న్ దంపతులు కలసి చేస్తున్న ఈ పరిచర్యలో ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా 30 వేల మంది మిషనరీలుగా పనిచేస్తూ లక్షాయాభై వేల సంఘాలు స్థాపించబడ్డాయి.



## పరిశుద్ధ గ్రంథం "బైబిల్"

- టి. జాన్ గెర్షోన్ శ్రీనివాస రావు, అడ్వకేట్, హైకోర్టు
వ్యవస్థాపక అధ్యక్షులు : 'క్రైస్తవ ఉద్యమం', హైదరాబాద్.
సెల్ : 9849951262, 9963675041, 9000724943

**సర్వ మానవాళి మనుగడకు దేవుడిచ్చిన చట్టం!**
**అనుకరించిన ఇహలోక చట్టాలు సాటిరావు**

ఏ దేశస్తుడైన, ఏ మతస్థుడైన, ఏ కులస్థుడైన ఏ వర్గ, వర్ణ బేధాలున్నవారైన ఆదినుండి నేటి వరకు మానవుడు ఆయా దేశాలలో మనిషి సృషించిన రాజ్యాంగం, వాటినుండి పుట్టిన చట్టాలకు అనుగుణంగా నడుచుకొని జీవించ వలసిన పరిస్థితి ఈ భూలోకంలో వుంది. ఎందరెందరో ప్రవక్తలు దేవుని జ్ఞానంతో, ఆ పరిశుద్ధుని ప్రేరణతో వ్రాసిన గ్రంథ సముదాయమే మహాగ్రంథమైన పరిశుద్ధ బైబిల్. అది నాటికి నేటికి మరి ఎన్నటికి మానవాళిని, వారి ఆత్మీయ జీవితాన్ని పరిశుద్ధపరచి పవిత్రంగా వుంచి ఆత్మను దాని దయచేసిన దేవుని యొద్దకు చేర్చుటకు మార్గాన్ని చూపగల్గుతుంది. ప్రపంచంలో పరిశుద్ధ గ్రంథం అని పిలువబడుతున్న ఏకైక గ్రంథం బైబిల్ ఒక్కటే. అందులో పొందుపరచబడిన అక్షర నగ్న సత్యాలు నాటికి నేటికీ చెక్కుచెదరనివి. చారిత్రక వాస్తవ రూపాలు. అందుకే ప్రపంచంలో 60 శాతం మంది ప్రజలు నిత్య సత్య గ్రంథంగా ఒప్పుకున్నారు. దాదాపు ప్రపంచంలో 'లిపి' ఉన్న అన్ని భాషల్లోకి తర్జుమా చేయబడిన ఏకైక పవిత్ర గ్రంథం బైబిలు మాత్రమే. భూమి మీద ప్రస్తుతం నడుస్తున్న చట్టాలన్నీ ఈ పరిశుద్ధ గ్రంథం ద్వారా దేవుడు మానవాళికి తన భక్తుల ద్వారా అనుగ్రహించిన ధర్మశాస్త్ర మూలాల నుండి ఉద్భవించినవే. అంతే కాదు దేవుడు మానవాళి కొరకు సృష్టించిన సర్వ సంపదల సమాచారం ఈ గ్రంథంలో ఆయన భక్తుల ద్వారా పొందుపరచబడింది. ఈ గ్రంథంలో వ్రాయబడిన ఏ ఒక్క అక్షరము గాని, పొల్లుగాని మనిషి తన సొంత జ్ఞానంతో వ్రాసినది కాదని బైబిల్ గ్రంథం నొక్కి చెపుతోంది. ఈ గ్రంథం వెలుగులోకి రాకుండా, కూకటి వేళ్ళతో సర్వ నాశనం చెయ్యడానికి చరిత్రలో ఈ భూమండలంపైన ఎందరో మహారాజులు, చక్రవర్తులు ప్రయత్నాలు చేసి విఫలమైపోయారు. చివరికి వారి రాజ్యాలు నామరూపాల్లేకుండా పోయాయి గాని దేవుని పవిత్ర వాక్కులు మాత్రం ప్రపంచ నలు చెరగులకు వ్యాపిస్తూనే ఉన్నాయి. మానవుని హృదయాలను తాకు తూనే ఉన్నాయి. మానవులలో మార్పును కలుగజేస్తూనే ఉన్నాయి.

అంతే కాదు ప్రపంచంలో ఎందరో పేరుగాంచిన మహానుభావులు ఏదో ఒక సమయంలో బైబిల్ గ్రంథంలోని వాస్తవాలను చవిచూసి బైబిల్ గ్రంథంలోని యదార్ధతను ఒప్పుకున్నవారే. మన జాతిపిత మహాత్మగాంధీ కూడా బైబిల్‌లోని సత్యాలను చదివి వాటిని అనుకరించిన వ్యక్తి. మానవుడు భూమిపై అనుభవిస్తున్న ప్రకృతి వనరులలో దాగి మానవులకు ఉపయోగపడు అనేక రహస్య సంపదకు సంబంధించిన విజ్ఞానం బైబిల్ అనుకరించిన వ్యక్తులకు వారి జ్ఞానం ద్వారానే శాస్త్రజ్ఞుల ద్వారా బయలుపరచబడ్డాయి. ఈ సత్యాన్వేషణ ద్వారా బైబిలును ఏకైక దేవుని గ్రంథం గాను, చట్టంగాను చెప్పక తప్పదు. అందుకే బైబిల్ గ్రంథం ఒక్క క్రైస్తవ మతానికే కాక సర్వ మానవాళి మనుగడకు దేవుడిచ్చిన వరంగా, చట్టంగా క్రైస్తవ ఉద్యమం ప్రకటిస్తోంది. ఈ ఏకైక చట్టం సృష్టికర్త అయిన దేవుడు అనుగ్రహించిన చట్టం కాదనగలిగినవారు ఎవరైనా ఉంటే తగిన సాక్ష్యధారాలతో క్రైస్తవ ఉద్యమంను సంప్రదించండి. మేము చేస్తున్న ఈ ప్రయత్నంలో మీరు మాతో ఏకీభవించ గలిగితే సదా కృతజ్ఞులం. వాస్తవాన్ని మనో నేత్రాలతో, దైవ జ్ఞానంతో మా చిరు ప్రయత్నాన్ని ఎంతో కొంత ప్రభావితం చేసిన మీరు మీ స్పందన మాకు వ్రాయండి.

**ఎల్లరకు క్రిస్మస్ మరియు**
**2011 నూతన సంవత్సర శుభాకాంక్షలు**

సర్వ సృష్టికర్త అయిన దేవుడు మానవాళి రక్షణార్థమై మానవ రూపంలో కన్య మరియ గర్భమున జన్మించిన వేళ డిసెంబర్ మాసంగా భావించి యావత్ ప్రపంచం ఏకైక దేవుని జన్మదిన మహోత్సవంగా డిసెంబరు 25వ తేది సర్వ మానవాళికి పర్వదినముగ యుగాలుగా ఆచరిస్తున్న క్రిస్మస్ వేళ మీరందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో ఉండాలని, దేవుని కృపలో 2011 నూతన సంవత్సరంలోకి అదే విధంగా అడుగుపెట్టాలని ఆకాంక్షిస్తూ...

సదా దేవుని సేవలో...
- క్రైస్తవ ఉద్యమం

## క్రిస్మస్

ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. భూమి నిరాకారముగాను, శూన్యముగాను ఉండెను.(ఆది.కాం. 1:27) దేవుడు తన హస్త కృత్యములను చూచి మంచివని తలంచెను. ఏడవ దినమున తన పని అంతటి నుండి విశ్రమించి, ఆ దినమును పరిశుద్ధ పరచి సర్వ జనావళిని అట్లే ఆచరించుమని ఆజ్ఞాపించెను. (నిర్గమ. 20:8) అందువలననే సర్వ క్రైస్తవ లోకం దేవుని పరిశుద్ధ మందిరావరణములో దైవ ధ్యానము చేస్తూ పవిత్ర అనుభూతిని పొందుతారు. దేవుడు తన స్వహస్తాలతో నిర్మించిన మొట్టమొదటి పురుషుడు ఆదాము, స్త్రీ హవ్వ (ఆది.కాం.3:20) వీరిరువురు సాతాను ఉచ్చులలో, శోధనలో పడి ఆజ్ఞను అతిక్రమించుట వలన పాపమును సంతరించుకున్నారు. (1యోహాను 3:4) ఆజ్ఞాతిక్రమమే పాపము వారి పాపపు స్వభావము వారి గర్భము నుండి వచ్చిన సమస్త మానవ కోటికి సంక్రమించింది. నీతి మంతుడు లేడు, ఒక్కడును లేడు గ్రహించువాడెవడును లేడు అందరును పాపులే అగుట వలన దేవుని మహిమను, మహత్యమును అనుభవించలేక పోవుచున్నారని పరిశుద్ధ గ్రంథమైన బైబిలు చెప్పుచున్నది. (రోమా 3:21) పాపములోనే తల్లి గర్భము ధరించుట వలన ప్రతి మానవుడు పాపపు స్వభావముతో అవనిపై తన జన్మను పొందుచున్నాడు. (కీర్తన 51:5) ఈ విధముగా తరతరాలుగా మానవాళి పాపపు మడుగులో కొట్టుమిట్టాడుచున్న సమయంలో స్వయంకృతమైన సృష్టిని చేతులారా నిత్య నాశన కబంధ హస్తాలలోనికి జారవిడుచుట దేవునికి సాధ్యం కాలేదు. అందువలన తనను తాను రిక్తునిగా చేసికొని (ఫిలిప్పీ 2:8) మనుష్య కుమారుని రూపములో ఈ లోకములోనికి వచ్చి మానవునితో మానవునిగా జీవించి, రక్షణార్థమైన జీవన విధానం సమర్పించ సంకల్పించారు. అంతమాత్రమే కాక ఈ లోకంలోని సర్వ మానవాళి పాపవిమోచన కొరకు తనను తానుగా తన ప్రాణమును సిలువపై బలియాగమును అర్పించుకొన్నారు. మృత్యువు దేవుని బంధించి ఉంచుట అసాధ్యము కనుక(అపో. కార్య 2:24) మృత్యుంజయుడై, పునరుత్థానుడై దైవత్వమును పొంది పరలోకారోహణుడైనారు. మహా ప్రభావముతోను, మహా దైశ్వర్యముతోను మరల తిరిగి వచ్చి మహిమ రాజ్యాన్ని పాలిస్తారు (అపో.కార్య. 1:11).

సర్వ మానవాళిని పాపబంధకముల నుండి విడుదల చేయుటకు మరియు నిత్య జీవితమును అనుగ్రహించి మోక్షంలో చేర్చుటకు ఈ లోకంలో ఉద్భవించిన యేసు క్రీస్తు యొక్క జన్మమే 'క్రిస్మస్' 'యేసు' అనగా 'రక్షకుడు' 'క్రీస్తు' అనగా అభిషిక్తుడు (మత్తయి 1:11,12) 'క్రిస్మస్' అనగా యేసు క్రీస్తు పుట్టుక, సర్వమానవాళిని పాపవిముక్తులను చేసి, మోక్షమునకు మార్గం చూపే దేవుని జన్మమే క్రిస్మస్. ఈ లోకము చీకటిగా పాపముతో నిండి మానవులనందరిని శాపమునకు గురిచేయుచున్న సమయంలో కాంతి కిరణము వంటి కరుణామయుని ఉద్భవమే 'క్రిస్మస్'. మరణము నుండి జీవమునకు, పాతాళము నుండి స్వర్గలోకమునకు నడిపించగల దేవుని అమూల్య ఆగమనమే 'క్రిస్మస్'. దేశ మానవ వ్యతిరేక ధృవాల సంగమమునకు నాందియే 'క్రిస్మస్'. రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు రక్షకుని రాకడయే 'క్రిస్మస్'. శాంతి సమాధానములకు కర్తయైన పవిత్ర మూర్తి ఉనికియే 'క్రిస్మస్' సర్వ మానవ జీవన సమస్యల పరిష్కార పాత్రయు, మహోత్తుడైన మధురమూర్తి మానవ జన్మయే 'క్రిస్మస్'. శరీరాత్మల స్వస్థతనిచ్చు శక్తిమంతుని స్వారూపమే 'క్రిస్మస్'.

ప్రతి మానవుని హృదయంలోనూ యేసు క్రీస్తు జన్మిస్తే వారికి నిత్యజీవం, మోక్షం అభిస్తాయి. మానవాళి తమ హృదయాలను యేసు క్రీస్తు ప్రభువుకు అర్పించిన ఈ లోకంలో బ్రతుకు ధన్యమవుతుంది. నిత్యరాజ్యంలో స్థానం అభిస్తుంది. ఈ క్రిస్మస్ సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు, ఆయనకు ఇష్టులైన మనుష్యులకు భూమి మీద సమాధానము కలుగజేస్తూవుంది (లూకా 2:14). అందువలన యేసు క్రీస్తునందు విశ్వాసం, ఆయన యొద్ద నుండి పాప క్షమాపణను, రక్షణను ఆస్వాదించుట మానవునికి చాలా అవసరం. అది వారికి 'శ్వాస'తో సమానం. దుష్టులు దుష్టులుగా మరణము నొందుట ఏమాత్రము దేవునికి సంతోషము కలుగజేయదు (యెహె. 18:23). వారు నిజరక్షకుని నీడలోనికి వచ్చుటకై వేచియుండి రక్షించు దేవుడు– యేసుక్రీస్తు.

రచన : శ్రీమతి యం. అన్నామణి విలియమ్స్
డైరెక్టర్, విలియమ్స్ ఔట్‌రీచ్ మినిస్ట్రీస్, కాకినాడ, తూ॥గో॥జిల్లా.
ఫోన్ : 0884-2306930

## రహదారి కూడా లేని గ్రామాలకు చేరుకున్న 'ఇవాంజిల్ మినిస్ట్రీస్'

(7వ పేజీ తరువాయి) కొండు తెగకు చెందిన ఆరుగురు యౌవనస్థులను వారి తలి దండ్రుల అనుమతితో రాజమండ్రిలోని వారి సంస్థలో చేర్చుకున్నట్లు రాజబాబు తెలిపారు. వారిని వృత్తి విద్యా కోర్సుల్లో చేర్పించి, మెరుగైన జీవితానికి బాటలు వేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

రాజబాబుతో బాటు ఆయన సతీమణి శ్రీమతి విజయ వై. రాజబాబు, శంఖవరంలో సేవచేస్తున్న దైవజనులు కృష్ణ బీర, యర్రవరంలో సేవచేస్తున్న పి.దేవిద్‌రాజు మరియు పని వారు తమ బృందంలో ఉన్నారు.

తమ జీవితంలో ఎన్నడు యేసు క్రీస్తు ప్రభువు గురించి వినని ఈ ప్రజలకు సువార్త దండయాత్రతో క్రీస్తు పరిచయం ఏర్పడిం దని, వీరంతా మారుమనస్సు పొంది రక్షించ బడునట్లు పట్టుదలతో ప్రార్థించాలని రాజ బాబు కోరారు.

## క్రైస్తవ వివాహాలు చేయుటకు అతి తక్కువ ఖర్చుతో అధికార పత్రాలు

(మొదటి పేజీ తరువాయి) ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వివిధ రూపాలలో అధిక రుసుములను వసూలుచేస్తూ జేబులు నింపుకుంటున్న సంస్థలను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. ఇండిపెండెంట్ చర్చిలకు చెందిన దైవ సేవకులు ఎన్నో కష్ట నష్టాలకోర్చి సేవ చేస్తుంటే వారిని నిలువు దోపిడీ చేస్తున్న సంస్థల మోసాలలో చిక్కుకొని ధనాన్ని, కాలాన్ని వృథా చేసుకోవద్దని ఆయన కోరారు. వ్యక్తిగత ప్రాబల్యాలు, ధనాన్ని పెంచుకోడానికి కనీసం 25 మంది సంఘం కూడా లేకుండా, వాక్యానుసారంగా బిషప్‌కు ఉండ వలసిన కనీస లక్షణాలు సహితం లేని క్రిమినల్ వ్యక్తిత్వం ఉన్న వ్యక్తులు బిషప్పులుగా చెలామణి అవుతూ, తమను తాము ప్రకటించుకుంటూ చట్టాన్ని తమకు అనుకూలంగా మలచుకొని పేద దైవసేవకుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారి వద్ద వేలకు వేల రూపాయిలు వివిధ రూపాల్లో దోచుకున్నది సరిపడక వారిపై బోడి పెత్తనాలు చెలాయిస్తున్నారని, ఇలాంటి వారికి గతంలో విజయవాడలో ఎబిసిసి ఓ షాకిచ్చినప్పటికీ ఇంకా దోపిడీ ఆగలేదని ఎబిసిసి దృష్టికి వచ్చినట్లు పేర్కొంది. ఇలాంటి దోపిడీదారుల పని పట్టడానికి ఎబిసిసి ఎప్పటికీ సిద్ధంగానే ఉంటుందని హెచ్చరించారు.

వివిధ సంస్థల ద్వారా క్రైస్తవ వివాహాలు చేయుటకు 'అధికార పత్రాలు' తీసుకున్న అనేక మంది ఎదుర్కొంటున్న సమస్యలను ఎబిసిసి దృష్టికి తీసుకు వచ్చిన దరిమిలా వాటి పరిష్కారం నిమిత్తం ఆ సమస్యలను ఎబిసిసి కి వ్రాతపూర్వకంగా ఇవ్వాలని ఆ శాఖ కోరింది. గతంలో ఒక సంస్థ అమాయక పాస్టర్లచేత వేలాది రూపాయిలు కట్టించుకొని అనేక సంతకాలను పెటించుకొని వారి చర్చి తమ సంస్థ పేరున రాయించుకొని, ముందుగా వారు ఇచ్చిన వివాహ అధికార పత్రాలే చెల్లవని మోసపూరితంగా మరో సారి సొమ్ములు కట్టించుకొని ఆ అధికార పత్రాలను వెనక్కి తీసుకొని వాటి స్థానే మరో సంస్థ పేరున పత్రాలిస్తామని, పేద దైవసేవకులను నిలువుదోపిడీ చేసారని అనేక మంది తమ దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. గతంలో వారు ఇచ్చినవి తప్పుడు పత్రాలుగా చెప్పి వెనక్కి తీసుకున్న వివాహ అధికార పత్రాలపై అప్పటికే చేసిన వివాహాల మాట ఏమిటని అడిగితే వారు సరైన సమాధానం చెప్పకుండా దాట వేత ధోరణితో మాట్లాడుతున్నారని, ఈ విషయాలన్నీ ఎబిసిసి లోతుగా పరిశీలించి, తగిన ఆధారాలతో పెద్ద ఎత్తున వారిపై తగిన చర్యలు చేపట్టేందుకు సిద్ధపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ మోసాలన్నిటికీ కారకులను ఊరికే వదిలేది లేదని, చట్టపరంగా వారిపై తగిన చర్యలు చేపట్టి ఆ సంస్థ పేరుతో సహా బాగోతాలన్నీ బట్టబయలు చేస్తామన్నారు. ఇంకా ఎవరైనా ఈ మోసాల్లో ఇరుక్కున్నవారుంటే తగిన ఆధారాలతో తమ దృష్టికి తేవాలని కోరారు.




- రాష్ట్రంలో కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాల విపరీతమైన చలి కారణంగా జరిగిన పంటలు,ఆస్తులు,ప్రాణ నష్టం నుండి ప్రజలు త్వరగా కోల్కొనునట్లును, వివిధ వ్యాధుల బారిన పడినవారి సంపూర్ణ స్వస్థత కొరకు
- డిశెంబరు నెలలో ప్రపంచ వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న క్రిస్మస్ వేడుకల కొరకు.
- వివిధ టి.వి. ఛానెల్స్ ద్వారా జరుగుచున్న పరిచర్యల కొరకు.
- ఆసుపత్రులు, విద్యా సంస్థలు, శరణాలయాలు, ముద్రణాలయాలు, రేడియో తదితర మైన వాటి ద్వారా జరుగుచున్న పరిచర్యల కొరకు.
- నర్సాపురం వాస్తవ్యులు, సహో॥ సికిలె పెర్సిపాల్ సతీమణి శ్రీమతి నళిని పెర్సిపాల్ సంపూర్ణ ఆరోగ్యం కొరకు
- ప॥గో॥జిల్లా పెంటపాడు వాస్తవ్యులు, బేత్ షాలోమ్ సంఘ కాపరి రెవ. పి.మార్కాచార్యులు సంపూర్ణ ఆరోగ్యం కొరకు.
- 'యేసయ్య దీవెన' టి.వి. ప్రసారాలు నిరంతరాయంగా కొనసాగు నిమిత్తం.
- 'ఆత్మ దీపం' టి.వి.కార్యక్రమం ద్వారా శుభవార్త ఛానెల్‌లో వర్తమానాలు నిరంతరాయంగా కొనసాగు నిమిత్తం.
- కర్మేలు మినిస్ట్రీస్, ఏలూరు వారి బైబిల్ కళాశాల నిమిత్తం.
- ప॥గో॥జిల్లా ఏలూరు వాస్తవ్యులు జాన్ కెనడి సంపూర్ణ ఆరోగ్యం కొరకు.
- ప॥గో॥జిల్లా నర్సాపురం వాస్తవ్యులు, ప్రముఖ ఉజ్జీవ ప్రసంగికులు డా॥ యం. సి.నూటన్‌బాబు ఆరోగ్యం నిమిత్తం.
- ప॥గో॥జిల్లా యలమంచిలి మం. కనకాయలంక వాస్తవ్యులు దుద్దే కాసు నూతన గృహ నిర్మాణం కొరకు
- పాస్టర్ కారుపాటి శాంతి సాగర్ ఆధ్వర్యంలో డిశెంబరులో నూతనంగా ప్రారంభం కానున్న 'యేసే పరిష్కారం' నూతన టి.వి. ఛానెల్ యొక్క ప్రసారాల విజయవంతం కొరకు.
- ప్రస్తుతం మన రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ సంక్షోభ పరిస్థితులు చక్కబడి ప్రజలకు మంచి పరిపాలన అందు నిమిత్తం.
- హైదరాబాద్ వాస్తవ్యులు వీపుజర్ల షైనీ ఒలోవియా ఉద్యోగం నిమిత్తం.

(మొదటి పేజీ ఫోటో వార్త) ఫోటోలో కనబడుతున్న పెద్దాయన తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి ఫస్ట్ బాప్టిస్ట్ చర్చి వ్యవస్థాపకాధ్యక్షులు, సీనియర్ పాస్టర్ రెవ. డా॥ స్వతంత్ర కుమార్. పాములాడించుకునే అతనికి సువార్త ప్రకటిస్తుండగా తీసిన ఫోటో ఇది. చుట్టుతా పడగ విప్పుకుని పైకి లేచి బుసలు కొడుతూ ఉన్న నాగుపాముల్ని చూస్తేనే ఒళ్ళు గగుర్పొడుస్తుందెవరికైనా. కానీ డా॥ స్వతంత్ర కుమార్ ఎంతో సావకాశంగా ఆ పాములాడించే వ్యక్తికి సువార్తనందించారు. మరి క్రీస్తు ఈ వ్యక్తి కోసం కూడా సిలువలో ప్రాణం పెట్టాడు కదా. ఆ విషయం అతనికి చెపాల్సిన బాధ్యతగా దేవుని వ్యాంలోనుండి వివరించారు రెవ. డా॥ స్వతంత్ర కుమార్. సువార్త ప్రకటించడానికి పెద్ద పెద్ద స్టేజీలు, హాలోజిన్ దీపాల వెలుతురు, అద్భుతమైన పిఏ సిస్టమ్ ఉంటేనే కాదు. సువార్త ప్రకటించాలనే మనస్సుంటే చాలు ఎవరికైనా ఎప్పుడైనా ప్రకటించవచ్చు అనే సందేశం ఈ ఫోటో ఇవ్వడం లేదూ!?



## పాఠకుల ప్రార్థన, సహకారం కోరిన పాస్టర్ బీర జయరాజు

పాస్టర్ బీర జయరాజు సుమారు 20 ఏళ్ళ నుండి ఏజెన్సీ ప్రాంతంలో పరిచర్య చేస్తున్నారు. కాకినాడ కె.జి కుమార్ వద్ద, హిందూస్థాన్ బైబిల్ ఇనిస్టిట్యూట్ (హెచ్‌బిఐ) మద్రాస్, ఐబిఎల్ వంటి సంస్థల్లో బైబిలు శిక్షణ మరియు తర్ఫీదు పొందారు. అలాగే బి.కాం చదివిన జయరాజు బ్యాంకు ఉద్యోగానికి రాజీనామా చేసి సేవకు సమర్పించుకున్నారు. 3వ తరగతి నుండి క్రైస్తవ హాస్టల్‌లో చదివారు. మారు మూల గ్రామాల్లోకి వెళ్ళి సేవచెయ్యాలనే సమర్పణతో గత 20 ఏళ్ళుగా ఎన్నో శ్రమలకోర్చి ప్రత్తిపాడు, బోరువాక అనే గ్రామాలలో మైళ్ళ కొద్దీ కాలినడకన తిరిగి అనేకులను క్రీస్తు మార్గంలోకి నడిపించగలిగారు. అచ్చంపేట గొంది(గొల్లలు) తెగలకు సువార్త ప్రకటించి సంఘాన్ని ఏర్పరచి స్థలాన్ని కొని ఆలయాన్ని కట్టారు. బోరువాకలో ఒక రాజుగారు 40 సెంట్ల స్థలాన్ని ఇవ్వగా అందులో చర్చి నిర్మిస్తున్న తరుణంలో పాస్టర్ జయరాజు సతీమణికి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఎడమ ప్రక్క అవయవాలన్నీ చచ్చుబడిపోయి నడవలేని స్థితిలోవున్నారు. ఆమెకు షుగర్ మరియు గుండె సంబంధిత వ్యాధి ఉండడంతో ఫిజియో థెరఫీకి వీలు పడక సుమారు గత 4 నెలలుగా బాధలు పడుతున్నారు. అంగన్‌వాడి టీచర్‌గా పనిచేసి కుటుంబానికి చేదోడువాదోడుగా ఉండే ఆమెకు ఇలా జరగడం, వైద్యం నిమిత్తం వ్యయం ఎక్కువ కావడం, ఇద్దరు ఆడపిల్లలు, ఒక పిల్లవాడు చదువు ఇవన్నీ ఆయనను చుట్టుముట్టి యుండగా మరో ప్రక్క సేవలో ఎదురయ్యే సమస్యలతో సతమతమౌతూ ప్రార్థన, సహాయ సహకారాల కొరకు 'క్రైస్తవ సమాజం' పాఠకులను కోరియున్నారు. కనుక ఆయనను నేరుగా సంప్రదించి సహాయపడదలచినవారు (88868) 202654 కు ఫోన్‌కు సంప్రదించవచ్చు.

## ఫ్లెక్స్ ప్రింటింగ్ యూనిట్ ప్రారంభం, హాజరైన ప్రముఖులు

**ఏలూరు** (ప॥గో॥జిల్లా) : దేవుని మహా కృపను బట్టి ఏలూరు నగరంలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రశాంతి ఫ్లెక్స్ ప్రింటింగ్ రెండవ యూనిట్‌ను టూ టౌన్‌లో ప్రారంభించారు. క్రైస్తవ సోదరులకు అందరికీ అందుబాటు ధరల్లో, నాణ్యమైన ఫ్లెక్స్ ప్రింటింగ్ అందించే ఏకైక సంస్థ ప్రశాంతి ఫ్లెక్స్ అని చెప్పాలి. కేవలం ప్రభువు మీద భారం వేసి ప్రారంభించిన ఈ యూనిట్ అత్యంత ప్రజాదరణ చూరగొంటోంది. ఆర్సీయం ఫాదర్ ఫాదర్ మోజెస్ హస్తాలతో నవంబరు 7వ తేది ఆదివారం ఈ నూతన యూనిట్ ప్రారంభించబడింది. అధునాతన సాంకేతిక యంత్రాలతో ఇది స్థాపించబడింది. 20 సంవత్సరాల నుండి ఆర్టిస్ట్‌గా కొనసాగుతూ ఈ రంగంలోకి ప్రవేశించిన ప్రశాంత్ యేసు ప్రభువును తన స్వంత రక్షకునిగా అంగీకరించి న్యాయబద్ధమైన వ్యాపారం సాగిస్తూ అనతికాలంలోనే అందరికీ దగ్గరయ్యారు. కావలసిన ఫ్లెక్స్ డిజైన్ చెయ్యించుకొని ఎప్పుడు వచ్చినా ప్రింటింగ్ వేసి ఇవ్వడం వీరి ప్రత్యేకత. అంతే కాక వేరే ప్రాంతం వారు డిజైన్‌చేసి కొరియర్ ద్వారా సి.డి పంపించి ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా సొమ్ములు జమచేస్తే కస్టమర్స్ రాకుండానే వారికి కావలసిన ప్రాంతానికి పంపించే సౌకర్యం తమ వద్దవుందని ప్రశాంత్ 'క్రైస్తవ సమాజం' ప్రతినిధికి చెప్పారు. క్రైస్తవ సంస్థల వారికి ఈ సేవలు ఎంతో దోహదపడతాయి. భవిష్యత్తులో తమ వ్యాపారం అభివృద్ధి చెందేలా ప్రతి ఒక్కరు ప్రార్థించాలని ప్రశాంత్ కోరారు.

## 'క్రైస్తవ సమాజం'లో ప్రకటన రేట్లు

| Single Color | | Multi Color | |
|---|---|---|---|
| Ear Pannel | 500/- | Ear Pannel | 1,000/- |
| Full Page | 5,000/- | Full Page | 12,000/- |
| Half Page | 2,500/- | Half Page | 6,000/- |
| Quater Page | 1,250/- | Quater Page | 3,000/- |
| Colmn. Cm. | 30/- | Colmn. Cm. | 70/- |
| 50% Extra on basic rate for Front Page Ads. | | 50% Extra on basic rate for Front Page Ads. | |
| 25% Extra on basic rate for Back Page Ads. | | 25% Extra on basic rate for Back Page Ads. | |

For more details contact: Our Area Co-ordinator (or)
Regd. office: **Christhava Samajam**,11-6-26/1
Gandhinagar-2, **Narsapur-534 275**, W. G. dt., A. P
Mobile: **9963069484**, E-mail: csamajam@gmail.com

# తూర్పుగోదావరి జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ ఎన్నిక

*లయన్ జానీ రాయ్, ప్రత్యేక ప్రతినిధి 'క్రైస్తవ సమాజం', రాజమండ్రి, తూ॥గో॥జిల్లా*

**రాజమండ్రి**(తూ॥గో॥జిల్లా) : తూర్పుగోదావరి జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ సర్వసభ్య సమావేశం అక్టోబరు 27వ తేది ఉదయం 9:30 నుండి 4గం॥ల వరకు చర్చ్ ఆఫ్ షాలోమ్‌లో జరిగింది. జిల్లా కార్యవర్గ(కమిటీ) ఎన్నిక ప్రధాన ఎజెండాగా కొనసాగిన ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని ఫెలోషిప్పుల నుండి ఐదుగురు సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 'హెర్మోన్ లివింగ్‌వాటర్ మినిస్ట్రీస్' చైర్మన్ రెవ. జోసెఫ్‌రాజు కొమానపల్లి (నర్సాపురం) వాక్యోపదేశం చేసారు. దైవ సేవకులు దేవునిచే పేరుపెట్టి పిలువబడినవారని, దేవునికి లోబడి జీవించాలన్నారు. తన జీవితంలోను, దైవ సేవలోను దేవునికి లోబడిన తరువాతనే ఫలబరితమయ్యానన్నారు. బైబిలు గ్రంథం నుండి ॥తిమోతి 2:15 "దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్య వాక్యమును సరిగా ఉపదేశించువానిగాను నిన్ను నీవే దేవునికి కనపరచుకొనుటకు జాగ్రత్తపడుము" అనే వాక్య భాగం ఆధారంగా ఆయన సేవకుల నుద్దేసించి మాట్లాడారు. అనంతరం జిల్లా కార్యవర్గాన్ని, జిల్లా రీజనల్ చైర్మన్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతనంగా ఎన్నికైన కార్యవర్గంలో జిల్లా అధ్యక్షులుగా రెవ. డా॥ ప్రతాప్ సిన్హా కొమానపల్లి, ఉపాధ్యక్షులుగా రెవ. జుహాని హాలోనెన్, రెవ.ఎలీషా, రెవ. మోజెస్ బాబు, రెవ. టి.మోజెస్, రెవ. కరుణాకర్, కార్యదర్శిగా రెవ. డా॥ డేనియల్‌పాల్, కోశాధికారిగా రెవ. సామ్యేల్ సాగర్ ఉన్నారు.

అయితే రీజినల్ పదవుల్లో కొందరికి అసంతృప్తే మిగిలింది. జిల్లా అధ్యక్షులు రెవ. ప్రతాప్ సిన్హా మాట్లాడుతూ మన ఫెలోషిప్ పటిష్ఠమైనదని, దేనినైనా ఐక్యంగా, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం మంచిదని, ఇక ముందు కూడా ఆ విధంగానే కొనసాగాలన్నారు.



రెవ. ప్రతాప్ సిన్హా, రెవ. జోసెఫ్ రాజు, రెవ. డేనియల్ పాల్, రెవ. సిన్హాను సన్మానిస్తున్న ఇతర కార్యవర్గ సభ్యులు

ఈ సమావేశంలో పాల్గొన్న క్రైస్ట్ బాప్టిస్ట్ చర్చి ప్రెసిడెంట్ రెవ. టి.ఆర్థర్ ప్రసాద్ మాట్లాడుతూ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ నుండి, ప్రభుత్వం నుండి క్రైస్తవులమైన మనకు రావలసిన వనరులు రోజు రోజుకు క్షీణిస్తున్నాయని, కనీసం క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్స్ కూడా లేని స్థితిలోనికి క్రైస్తవులు నెట్టివేయబడుతున్నారని, క్రైస్తవులంతా ఈ పరిస్థితిని గుర్తించాలన్నారు.

ఈ విషయమై పోరాడే తమకు అందరి ప్రార్థన సహకారం అందజేయాలని కోరారు. అనంతరం రెవ. జోసెఫ్ రాజు కొమానపల్లిని, జిల్లా మరియు రీజనల్ నూతన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించారు.

**కావలెను**

**సంఘాన్ని కాయుచూ చిన్న పిల్లల హాస్టల్ బాధ్యతగా చూసుకునే దైవసేకులైన భార్యభర్తలు కావలెను. భోజన వసతి మరియు పిల్లల చదువుకునేందుకు మంచి అవకాశం (ఇంగ్లీష్ మీడియం స్కూల్)తో బాటు మంచి జీతం కూడా ఇవ్వబడును.**

**వివరాలకు : 9963069484**

# ఏలూరు సమాధుల తోట కమిటీ ఉన్నట్టా లేనట్టా?

## పాత కమిటీ సభ్యుల రాజీనామాపై వీడని సందిగ్ధత

**ఏలూరు**(ప॥గో॥జిల్లా) : ఏలూరు సమాధుల తోట వ్యవహారం ఎటూ తేల్చకుండా మధ్యస్తంగానే వదిలేయటంతో సమాధులపై వచ్చిన సొమ్ములు అన్యాక్రాంతమవుతున్నాయని చాలా మంది సేవకులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజీనామా చేసిన వారు సైతం తాము ఉన్నప్పుడు ఎలా చేసాము. ఇప్పుడు ఏమైందో చూడండంటూ 'క్రైస్తవ సమాజం' ప్రతినిధి వద్ద వాపోవడం విశేషం. రాజీనామా పత్రాలు స్వీకరించిన గౌరవ అధ్యక్షులు ఈ వ్యవహారంపై ఏ విధమైన చర్యలు చేపట్టకపోవటం నగరంలో చర్చనీయాంశమయ్యింది. పాత కమిటీని నిర్వీర్యం చేసి కొత్త కమిటీని రిజిస్టర్ చేసిన నాయకులు సైతం ఈ విషయంలో స్పందించకపోవటం విశేషం. జిల్లాలోని పలు ప్రాంతాలలోని క్రైస్తవ సమాధుల తోటలు సక్రమంగా నిర్వహించబడుతూవుండగా జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో సేవకుల మధ్య నెలకొన్న అనైక్యత కారణంగా ఇలాంటి పరిస్థితి చోటు చేసుకోవడం దురదృష్టకరమని విశ్వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐసిఎం కి చెందిన ఏలూరు బిషప్ రెవ. జాన్ ఎస్‌డి రాజు ఈ విషయాన్ని ఓ కొలిక్కి తేవాలని ప్రయత్నం చేసి ఒక సమావేశం ఏర్పాటు చేసి విఫలమయ్యారు. ఆ రోజు కమిటీని మాత్రమే పిలుస్తామని చెప్పి బయటివారు, కమిటీలో లేనివారుకూడా వచ్చి కేకలు వేసుకుని వెళ్ళారు తప్ప చర్చలు ఒక కొలిక్కి రాలేదని హాజరైనవారు అంటున్నారు. సేవకులందరు కూడుకునే చోట శాంతియుతంగా జరగాల్సిన సమావేశం శోధనలతో ముగిసింది. ఇది జరిగి సుమారు 3 నెలలు దాటినా ఆ దిశగా మళ్ళీ ఎటువంటి ప్రయత్నాలు జరగలేదు. దీనితో కమిటీ నిస్తేజంగా ఉంది. దీనంతటికీ కారణం పాత కమిటీలోని సభ్యులు రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడం, నెలనెలా సమావేశాలు వెయ్యకపోవడమే ప్రధాన కారణమని తెలిసింది. పాత కమిటీని తిరిగి రెన్యువల్ గాని, అదే పేరుతో నూతనంగా గాని రిజిస్టర్ చెయ్యకుండా జగ్గయ్య పేటలో సేవచేస్తున్న ఓ పాస్టర్‌గారు ఆయన తెలివితేటలన్ని ఉపయోగించి రిజిస్టర్ కార్యాలయం చుట్టు తిరిగి అవగాహన లోపంతో కొత్త కమిటీని రిజిస్టర్ చేయడం మూలంగా ఈ గొడవలొచ్చిపడ్డాయని మరి కొందరంటున్నారు. రిజిస్టర్ చేసే సమయంలో కూడా సభ్యులందరికి పాత కమిటీనే రిజిస్టర్ చేస్తున్నామని చెప్పి సంతకాలు తీసుకున్నట్లుగా తెలిసింది. మరి ఆ పాదిరిగారు పదవులను ఆశించి చేసాడో, దీని వెనుక ఇంకేమైనా కారణాలున్నాయో ఆయనలోని ఆంతర్యం దేవునికే తెలియాలి. కమిటీని రిజిస్టర్ చేసినంత వేగంగా కమిటీని పిలిపించి సమావేశం ఏర్పాటు చెయ్యడానికి మాత్రం ఆయన వల్ల కాలేకపోయింది. ఏమిటోగాని కొత్త కమిటీ కార్యకలా పాలు గాని, పాత కమిటీ కార్యకలాపాలు గాని ఏమీ లేకుండా సమాధుల తోటను గాలికి వదిలేసారు. దీనితో అక్కడ ఎవరి ఇష్టారాజ్యంగా వారు ఎవరైనా పేదవారుగాని, పేద సేవకుడు గాని చనిపోతే మొదటి సమాధుల తోటలో ఏమాత్రం ఖాళీ దొరకదు గాని, నగరంలో ఎవరైనా పెద్దాయన, లేదా ఆర్థిక, పలుకుబడి ఉన్న ఎవరైనా మరణిస్తే మాత్రం వాళ్ళ సమాధికి వాళ్లకు కావలసిన చోట చోటు దొరకడం విచిత్రం. వారికి లేని స్థలం వీరికి రాత్రికి రాత్రే ఎలా పుడతాదో తెలియదు. మరి పాత సమాధులేవైనా తొలగిస్తున్నారో లేదా ఉన్న సమాధి మీద మరలా సమాధి చేస్తున్నారో ఎవరికీ అంతు చిక్కని మిలియన్ డాలర్ల ప్రశ్న. పత్రికల్లో వచ్చిన వార్తలపై తీవ్రంగా స్పందించే నాయకులు ఇలాంటి విషయాల్లో స్పందిస్తే అందరికీ ఉపయోగపడుతుందని చాలా మంది విశ్వాసులు, క్రైస్తవేతరులు సహితం చెప్పుకుంటున్నారు. మా మీద వాడు ఎందుకు రాయాలి అనుకుంటున్నారే తప్ప, నేను ఇలా ఎందుకు చేస్తున్నానని తమను తాము ఆత్మ విమర్శ చేసుకోకపోవడం దురదృష్టకరం. మంచిని మంచిగా, చెడును చెడుగా గుర్తించి సమాజాన్ని మేల్కొలిపే పత్రికలపై చేసే దాడులకు బదులు, ప్రభుత్వంపై వత్తిడి చేసి సమాధులకు మరో స్థలం సేకరించడమో, ఉన్న సమాధుల తోటను బాగుచేసుకోవడమో చేస్తే బాగుండును. కాని అభివృద్ధిని మరచిపోయి వ్యక్తిగత దూషణలకు పరిమితం కావడం విచారం. అసలు ఈ గొడవలు ఎన్ని సంవత్సరాలకు పరిష్కరించబడతాయో! అసలు వీరి మధ్య ఐక్యత ఉండి అందరూ ఒకే సహవాసంలో ఉంటారో ఉండరో దేవునికే తెలియాలి. కులాల జాడ్యం పోయినప్పుడు ఇది సాధ్యపడగలదని నగరంలోని క్రైస్తవులంతా చర్చించుకుంటున్నారు. ప్రధానంగా సేవకుల్లో జరిగే ఈ గొడవలు చూసి ఆనందించే సేవకులూ ఉన్నారు.

# సభలను తలపించిన ఉదయకాల ఆరాధనలు

**పాలకొల్లు** (ప॥గో॥జిల్లా) : ఉదయం 5గంటలయ్యే సరికి ప్రవాహం వచ్చినట్లు విశ్వాసులు, హైందవ సోదర సోదరీలు వందల సంఖ్యలో ఆలయ ప్రాంగణానికి చేరుకుంటారు. ఉదయం 5 గంటల నుండి 6 గంటల వరకు జరిగే ఈ కూడికలు సభలను తలపిస్తాయి. సుమారు 500 మంది పైబడి ప్రజలు ప్రతి రోజు హాజరవ్వడం విశేషం. వివరాల్లోకి వెళితే...

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో స్థానిక బెత్లెహేంపేట క్రీస్తు సంఘం ప్రీచర్ ఎస్.ఎబినేజర్ ఆధ్వర్యంలో 8వ వార్షిక ఉదయకాల ఆరాధనలు దేవుని మహిమార్థమై ఘనంగా జరిగాయి. ప్రతీ సంవత్సరం నవంబరు 5న ప్రారంభమై డిసెంబరు 14న ఈ కూడికలు ముగుస్తాయి. ఆరాధన కూటం కచ్చితంగా ఉదయం 5 గంటలకు ప్రారంభమై 6 గంటలకు ముగుస్తుంది. విపరీతమైన చలిలో సహితం ప్రజలు ఆసక్తిగా పాల్గొంటూ దేవుని మహిమపరుస్తారు. పురుషులు సహితం అధిక సంఖ్యలో హాజరవ్వడం ఈ కూడికల ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు.

బైబిలులో 40 సంఖ్యకు ఉన్న ప్రాధాన్యతను బట్టి ప్రతి ఏటా ఈ ఆరాధనలు 40 రోజులు జరిపిస్తున్నామని నిర్వహకులు ఎబినేజర్ తెలిపారు. ప్రార్థనలకు హాజరైన వారి జీవితాలలో ఆధ్యాత్మిక ఎదుగుదల, అద్భుత కార్యాలు జరగడం ప్రతీ ఏటా పెరుగుతోందని, దీనితో ప్రజలు బహు ఆసక్తితో పాల్గొంటూ ప్రశాంత ఉదయకాల సమయాన్ని గడిపి ఉజ్జీవింపబడుతున్నరని తెలిపి దేవుని స్తుతించారు. క్రీస్తు సంఘ పరిచర్యల ద్వారా బ్రదర్ ఎబినేజర్ చేస్తున్న పరిచర్య కొరకు ప్రార్థిద్దాం.

# ఐఎన్ఎ డయాసిస్ చేసిన సవాల్‌కు ఎఐఐసి డయాసిస్ ప్రతి సవాల్

నవంబరు 5న 'క్రైస్తవ సమాజం' పత్రిక నందు ఐఎన్ఎ డయాసిస్ వారు ఒక సవాల్ ఎఐఐసి డయాసిస్‌పై చేశారు. ఐఎన్ఎ డయాసిస్‌లో రెవ. ఎ.జె.సి శోభన్ బాబు హోదా ఏమిటి? ఆంధ్రప్రదేశ్‌లో ఐఎన్ఎ డయాసిస్ కు గుర్తింపు ఏమిటి? ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తింపు ఉందా? అని ఎఐఐసి డయాసిస్ సవాలు చేస్తోంది. ఐఎన్ఎ డయాసిస్‌కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గుర్తింపు లేదని లక్ష రూపాయిలు సవాలు చేస్తున్నారు. ఐఎన్ఎ డయాసిస్ వారు మా సవాల్‌ని స్వీకరించి లక్ష రూపాయిలు మరియు డాక్యుమెంట్లు తీసికొని రండి. మేము కూడా మా యొక్క డాక్యుమెంట్లు తీసికొని వస్తాం. ఈ సవాలును స్వీకరించకపోతే పైన పేర్కొన్న పాస్టర్ ఎఐఐసి డయాసిస్‌కి క్షమాపణ చెప్పాలి అంటూ ఎఐఐసి తన ప్రకటనలో పేర్కొంది.

**ప్రార్థనల కోసం :**

సిస్టర్ సిహెచ్.ఎస్తేరు(మోర్నింగ్ స్టార్ మినిస్ట్రీస్) పెదపరుపూడి మండలం, యలమనూరు గ్రామంలో డిసెంబె 25 నుండి 24 గంటల ప్రార్థనా శిబిరం ప్రారంభించబడింది. వివరాలకు : రెవ. రత్నం ఫ్రాన్సిస్, సెల్ : 9391450191

# ప్రచార లోపం మైనారిటీ విభాగానికి శాపం

*(మొదటి పేజీ తరువాయి)* స్వాతంత్ర్యం వచ్చాక మొట్టమొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రిగా పనిచేసి విద్యా వ్యాప్తికి కృషిచేసిన గొప్ప జాతీయవాది మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌ను స్మరించుకోవడం గొప్ప విషయమే అయితే ఈ స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఉండాలి. ఆ దిశగా మైనారిటీ కార్పోరేషన్ అధికారులు ప్రయత్నం చెయ్యాలి. ప్రభుత్వం అల్ప సంఖ్యాక వర్గాలవారికి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకీ చేర్చాల్సిన బాధ్యత ఆ శాఖ అధికారులపై ఉంది. ప్రధానంగా జిల్లా కేంద్రమైన ఏలూరులో ఉన్న మైనారిటీ కార్పోరేషన్ విభాగం విషయానికొస్తే రెండు కార్పోరేషన్‌లకు ఒకే అధికారి బాధ్యతలు వహించడంతో పూర్తి స్థాయిలో దేనికీ న్యాయం చెయ్యలేకపోతున్నారనే అభియోగాలున్నాయి. ఒక ప్రక్క ముస్లిం మైనారిటీ మరో ప్రక్క క్రిస్టియన్ మైనారిటీ. ఈ రెండు విభాగాలు ఒకే కార్యాలయంలో ఒకే అధికారి విధినిర్వహణలో ఉండడం విశేషం. జిల్లా స్థాయిలో ఎక్కడెక్కడ క్రిస్టయన్‌లు ఎక్కువ ఉన్నారు, ఎక్కడ ముస్లింలు ఎక్కువ ఉన్నారు అనే విషయం ఈ శాఖవారికి పెద్దగా అవగాహన లేకపోవడంతో ఈ శాఖ ద్వారా అమలు జరిగే పథకాలు పూర్తి స్థాయిలో ప్రజలకు చేరువ కావడం లేదు. ఒక క్రిస్టియన్ సోదరుడు ధైర్యంగా వెళ్ళి ఆ విభాగం ద్వారా ఏదైనా లబ్ధిపొందాలంటే వారు చెప్పే ఆంక్షలకు మళ్ళీ ఇంకోసారి పొరపాటున ఆ కార్యాలయం దరిచేరరు అంటే ఈ శాఖ తీరు అర్థం చేసుకోవచ్చును. అసలు క్రిస్టియన్ మైనారిటీకి ప్రభుత్వం బడ్జెట్‌లో ఎంత సొమ్ము కేటాయించింది? ఎంత ఖర్చు చేసింది? ఈ ఏడాది ఏ ఏ పథకాలు ఎంత మందికి ఉపయోగపడ్డాయో తదితర వివరాలు ఎవరికీ సరిగా తెలయకపోవడం సోచనీయం. మొక్కుబడిగా ఇలాంటి సంక్షేమ దినోత్సవాలు నిర్వహించడం ద్వారా ఎవరికీ ప్రయోజనం ఉండదనే విమర్శలు క్రైస్తవులలో వినవస్తున్నాయి.

గత ఏడాది ఫీజు రియంబర్స్‌మెంటుగా 5802 మందికి 2 కోట్ల 14 లక్షల 99వేల 10 రూపాయిలను స్కాలర్షిప్పులుగా 37 లక్షల 81 వేల రూపాయిలు అందించామని చెపుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇంతమందేనా మైనారిటీలు నివసించేది? క్రైస్తవులకు 18 రకాల సహాయాలు ఈ విభాగం ద్వారా అందుతున్నాయని చెపుతున్నారు. ఈ విషయం జిల్లాలోని ఎంత మంది క్రైస్తవులకు తెలుసు? ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ విభాగాన్ని ప్రక్షాళన చేసి ప్రభుత్వం అందించే ప్రభుత్వ పథకాలపై అవగాహన ప్రచారం కల్పించాల్సిన అవసరం ఎంతైనావుంది. క్రైస్తవ మైనారిటీకి, ముస్లిం మైనారిటీకి వేరు వేరుగా అధికారులను నిమిస్తే కొంతమేరకు న్యాయం జరుగుతుందనేది చాలా మంది వాదన. అంతే కాక మైనారిటీ విభాగం ద్వారా జరిగే కార్యక్రమాలు ప్రజలందరికీ తెలియజేయాల్సివుంది. ముఖ్యంగా ఈ శాఖ ద్వారా జరిగే ప్రతి కార్యక్రమం జిల్లాలోని క్రైస్తవ పెద్దలందరి జోక్యంతో జరిగిననాడు ప్రతి పేద క్రైస్తవుడికీ న్యాయం జరుగుతుంది. అలాగే క్రిస్టియన్ మైనారిటీ పథకాలను జిల్లాలోని నాలుగు రెవెన్యూ డివిజన్ కేంద్రాలతోపాటు ముఖ్యమైన పట్టణాలు గుర్తించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు. డా॥ వైయస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఈ విభాగంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనుపరచాలని అందరూ అంటున్నారు.

**నేర్చుకోండి నేర్పించండి బైబిల్ నాలెడ్జ్ సాంగ్స్. లాగాన్ : www.jeevajalamulu.com**

# ఆత్మీయతను చాటిన సేవకుల కుటుంబాల క్రిస్మస్

కె.జోసెఫ్ స్టీఫెన్, ప్రతినిధి 'క్రైస్తవ సమాజం'

**గ్రేటర్ విశాఖ :** క్రిస్మస్ వచ్చిందంటే చాలు తీరిక లేని పని ఒత్తిడులు. సంఘంలో సండేస్కూలు, స్త్రీలు, యూత్ మరియు సంఘ క్రిస్మస్‌లతో ఊపిరిసలపని పరిస్థితి సేవకుల కుటుంబాలకు ఏర్పడుతుంది. దీనిని గుర్తించిన గ్రేటర్ విశాఖపట్నం పాస్టర్స్ ఫెలోషిప్ పాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్ సెలబ్రేషన్ ఏర్పాటు చేసింది. స్థానిక బీచ్ రోడ్డు లోని వైయంసిఏ హాలులో డిసెంబరు 2వ తేది ఉదయం ఫెలోషిప్ అధ్యక్షులు రెవ. కె.సుధాకర్ రాజారత్నం (పేరిష్ పాస్టర్ (ట్రినిటీ చర్చి) అధ్యక్షతన జరిగింది. ఫెలోషిప్‌లోని సేవకులు వారి కుటుంబాలతో కలసి ఈ క్రిస్మస్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవకులు, సేవకురాండ్రు, పిల్లలు ఒకరినొకరు పలుకరిస్తూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెల్పుకుంటూ ఆత్మీయతను చాటుకున్నారు.



ఎఇఎల్‌సి ఉపాధ్యక్షులు బిషప్ దేవదాస్‌ని సన్మానిస్తున్న పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్ష, కోశాధికారులు రెవ.జాన్‌రత్నం, రెవ.బెంజమిన్

ఈ సభలో ఏఇఎల్‌సి ఉపాధ్యక్షులు బిషప్ వి.జి. దేవదాస్(ఎఇఎల్‌సి విశాఖ సినడ్ అధ్యక్షులు) ముఖ్య సందేశకులుగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సేవకులు అనుభవపూర్వక సాక్ష్యం కలిగి ఉండాలన్నారు. మనకు అప్పగింపబడిన సేవా పరిచర్యను, మందను ప్రభువు మహిమ కొరకు జాగ్రత్తగా కాపాడవలసిన బాధ్యత మనదేనని హితవు పలికారు. దేవుని వాక్యపు సత్యాన్ని, గొప్పతనాన్ని ప్రార్థనాపూర్వకంగా విశ్వాసులకు అందించేవారుగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఫెలోషిప్ సెక్రటరీ రెవ. విజయకుమార్, ట్రజరర్ రెవ. బండి బెంజమిన్, ఉపాధ్యక్షులు రెవ.ఎస్. డానియేల్ సీనియర్ అడ్వైజర్లు రెవ. డానియెల్ గాంధీ, రెవ. యేసు రత్నం, రెవ. ఎస్ఎన్ జార్జి, రెవ. డా॥ శ్యామ్‌సన్ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. నగర నలుమూలల నుండి సేవకులు వారి భార్య, పిల్లలతో కలిసి ఫ్యామిలీ క్రిస్మస్‌లో పాల్గొని దేవుని మహిమపరిచారు.


పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు వారి కుటుంబాలతో...

# జిల్లా వ్యాప్తంగా నాయకుల నియామకాలకు ఏర్పాట్లు

## ఎఐసిసి తూర్పుగోదావరి అధ్యక్షులు రెవ. జుహాని

లయన్ జానీ రాయ్, ప్రత్యేక ప్రతినిధి 'క్రైస్తవ సమాజం' రాజమండ్రి, తూ॥గో॥జిల్లా

**రాజమండ్రి** (తూ॥గో॥జిల్లా) : జిల్లాలో ఉన్న మండల కమిటీలను సమర్థవంతంగా నడిపించేందుకు మరియు మార్గ నిర్ధేశనకు వీలుగా 'ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్'(ఎఐసిసి) తూర్పుగోదావరి జిల్లా శాఖను ప్రాంతాలవారీ రీజన్లుగాను, డివిజన్లుగాను విభజించామని ఎఐసిసి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు రెవ. జుహాని హాలోనెన్ తెలిపారు. జిల్లాలోని 60 మండలాలను 19 డివిజన్లుగాను, 6 రీజన్లుగాను విభజించినట్లు ఆయన తెలిపారు. 2011 జనవరి నెలలో జిల్లాలోని అన్ని డివిజన్లకు మరియు రీజన్లకు నాయకులను నియమిస్తామని ఆయన తెలిపారు. 'ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్' ద్వారా సమాజ సేవ చేయాలనే ఆసక్తి, సమర్పణ కలిగిన నాయకులను ప్రోత్సహించే వీలుగా తమ తమ బయోడేటాలను ఆయా మండలాలలో ఉన్న ఎఐసిసి కమిటీ సిఫారసుతో పంపించాలని కోరారు. గతంలో వారు చేసిన సామాజిక కార్యక్రమాలు, వారికున్న వ్యక్తిగతమైన సాక్ష్యం మరియు వారి ఆసక్తిని బట్టి బయోడేటాలను పరిశీలించి నాయకులను డివిజన్లలోను, రీజన్లలోను నియమిస్తామని జుహాని తెలిపారు. ఎఐసిసి యొక్క విధివిధానాలను బట్టి ఈ అవకాశం దైవసేవకులకు మాత్రమే గాక, క్రైస్తవులైన సంఘ నాయకులకు, ఉద్యోగస్తులకు మరియు వ్యాపారస్తులకు కూడా కల్పించుటకు తీర్మానించామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. బయోడేటా మరియు అప్లికేషన్లు 2010 డిసెంబరు 31 లోగా తమకు అందేలా పంపించాలని ఆయన కోరారు. పంపవలసిన అడ్రసు : రెవ. జుహాని హాలోనెన్, జిల్లా అధ్యక్షులు, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్, కృష్ణునిపాలెం, గోకవరం-533 286, తూ॥గో॥జిల్లా

# లక్ష రూపాయిలొద్దుగాని, నిరూపిస్తా ఓ పాతిక వేలివ్వండి

## రత్నం ఫ్రాన్సిస్ సవాల్

తెనాలి నర్సింగ్ కాలేజీలో జరిగిన ఐఎన్ఎ వివాహ అధికార పత్రాల కార్యక్రమాన్ని వీడియో తీసారు కదా. దాన్ని ప్రెస్‌మీట్‌లో ప్రదర్శించి, ఆ రోజు రూ.2500/- కట్టి సర్టిఫికెట్ పొందినవారి లిస్ట్ తీసుకొని విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో ప్రెస్ మీట్ పెట్టి దానిని వేదికగా చేసుకొని మీ చిత్తశుద్ధిని నిరూపించుకోండి. యదార్థవాది-లోక విరోధి. నేను యదార్థమే రాసాను. ఫోన్‌ల ద్వారా బెదిరింపు కాల్స్ చేస్తే జడిసే ఘటాన్ని కాదు నేను. దాగుడు మూతలొద్దు ప్లీజ్! దయచేసి వెంటనే బహిరంగ చర్చ పెట్టండి అంటూ రత్నం ఫ్రాన్సిస్ బదులిచ్చారు.

# అద్భుతంగా జరిగిన ఉపవాస కూడికలు

పాస్టర్ పులి ప్రకాశ్, ప్రతినిధి 'క్రైస్తవ సమాజం' శంఖవరం, తూ॥గో॥జిల్లా

**తొండంగి** (తూ॥గో॥జిల్లా) : తొండంగి మండలం తొండంగి గ్రామంలో స్థానిక సంఘం క్రైస్ట్ వర్షిప్ సెంటర్ నందు మునుపెన్నడు జరుగని రీతిగా అద్భు



తంగా నవంబరు 8,9,10,11 తేదిలలో నాలుగు దినాల పాటు దేవునికి మహిమకరంగా ఉపవాస ప్రార్థన కూటాలు చాలా ఘనంగా జరిగాయి. ఇందులో ప్రత్యేక ఆహ్వానితులుగా, ముఖ్య ప్రసంగికులుగా డా॥ జాషువా పట్టాభి(రాజమండ్రి) నాలుగు దినాలు ఉజ్జీవ ప్రసంగాలు విశ్వాసులను ఆకట్టుకున్నాయి. స్థానిక సంఘకాపరి డా॥యు. దివాకర్, నాలుగు దినాలు విశ్వాసులను ఎంతో ఉత్తేజపరచి వారు మారుమనస్సు పొందునట్లు వాక్యము ద్వారా సిద్ధపరిచారు. మరియు దేశం కోసం, ప్రపంచంలో దేవుని ఎరుగకుండా నశించిపోతున్న ఆత్మల పట్ల భారంతో ప్రార్థించగా 4వ రోజున సుమారు 32 మంది బాప్తీస్మం తీసుకున్నారు. స్థానిక సంఘ చరిత్రలో ప్రథమంగాను, అద్భుతంగాను జరిగిన ఈ సభలను బట్టి దేవుని స్తుతించారు. ఈ కూటాలకు సుమారు వెయ్యిమంది హాజరై దేవుని మరి ఎక్కువగా ఘనపరిచారు. మరియు కన్వీనర్ డా॥యు. దివాకర్ ఈ కూటాల కొరకు ఎంతో ధనాన్ని వెచ్చించి, దేవుని మహిమార్థమై 4 దినాలు తాను కూడా ప్రసంగించి ఆశీర్వాదకరంగా ముగించారు.


# ప్రసంగ సహకారి

(మన దేశంలో రజితోత్సవం దాటిన మాస పత్రిక)
ఎ.ఎం.జి. సాహిత్య సేవా విభాగ ప్రచురణలు

**ఎడిటర్ :** డా॥ ఎన్. జయకుమార్ రావు

**ఎవరికోసం :** బోధకులకు, బైబిల్ కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులకు, అన్ని సహవాసాల పాస్టర్లకు, స్కూల్ టీచర్లకు, క్రైస్తవ వేదాంతం చదివిన ప్రీచర్లకు, క్రిస్టియన్ డాక్టర్లకు, నర్సులకు ఉపయోగకరమైన వ్యాసాలుంటాయి.

*30 యేళ్ళ చరిత్ర*

**ముఖ్య సంపాదకులు :** అప్పుడు ఎ.ఎం.జి. ఫౌండర్ సువార్తికులు రెవరెండ్ డా॥ జాన్ డేవిడ్ గారు, ఇప్పుడు రెవరెండ్ డా॥ అరుణ్ కుమార్ కంటి మహంతి గారు (ఎ.ఎం.జి. డైరెక్టర్) ముఖ్య సంపాదకులు.

**సంపాదకులు :** రెవరెండ్ డా॥ ఎ.బి. మాసిలామణి గారు, ప్రప్రథమ సంపాదకులు. తరువాత కె. థామస్ నతానియేలు, జోబ్ లోహరా. 1995 నుండి నేను. వివిధ రూపాలు మారి నేటికి సరికొత్త రూపం సంతరించుకుంది. సర్వాంగ సుందరంగా మీ ముందు కొస్తోంది.

**ఇందులో :** స్పిరోస్ జోడియాటిస్ అమెరికాలో స్థిరపడి ఇటీవలే మహిమ ప్రవేశం చేశారు. గ్రీకు మాతృ భాష. హెబ్రీ, గ్రీకు భాషలలో మహా పండితులై Study Bibles (KJV & NIV) with Strong's Famous Biblical Dictionery తయారు చేశారు. ఈయనది తప్పనిసరిగా ఒక పరిశోధనాత్మక వ్యాసం ఉంటుంది. బిల్లీగ్రేహం, భక్తసింగ్, రవి జకరియాస్, స్పర్జన్, మూడీ వంటి ప్రపంచ ప్రసిద్ధి చెందిన సువార్తికుల వ్యాసాలుంటాయి. ప్రసంగాలకు పనికొచ్చే సూచికలు, ఉపమానాలు, వింతలువిడ్డూరాలు, పుస్తక సమీక్షలు దీనిలో ఉంటాయి. తెలుగు సాహితీవేత్తల ప్రసంగాలు, కవితలు ఉంటాయి. ప్రభువు మహిమార్థం నేను విశాఖలో 1,2,3 అక్టోబరు 2010 తేదీలలో ప్రారంభించిన రాష్ట్రస్థాయి తెలుగు సాహిత్య భాషా ఉద్యమం తాలూకు కొనసాగింపు **(Fallow-up)** ఉంటుంది.

బైట రంగురంగుల అట్టలు, లోపల రంగు పేజీలతో ఆకర్షణీయంగా ఉంటుంది. ఇది ఉచిత పత్రిక. వార్షిక చందా రూ.100/-లు కేవలం పై ఖర్చులకు మాత్రమే. మొత్తం పేజీలు 36. 12 సంచికలకు వార్షిక చందా రూ.100/-. నెలకు 6000 కాపీలు అమ్ముడవుతున్న ప్రసంగ సహకారిని తెప్పించుకోండి.

అడ్రస్ :
డా॥ ఎన్. జయకుమార్ రావు, ఎడిటర్, ప్రసంగ సహకారి
50-44-4, సీతమ్మధార, విశాఖపట్నం - 13



క్రైస్తవ సమాజం
THE CHRISTIAN SOCIETY
సమగ్ర తెలుగు క్రైస్తవ సమాచార వార పత్రిక

**మీ ప్రాంతంలో 'క్రైస్తవ సమాజం' పత్రికను పరిచయం చేయండి.**

**సంవత్సర చందా రూ.150/-**

పత్రిక ఆఫీసు :
11-6-26/1, గాంధీనగర్-2
నర్సాపురం- 534 275
సెల్ : 9963069484

e-mail :
samajam@rediffmail.com,
csamajam@gmail.com
samaajam@yahoomail.com,
samajam@indiatimes.com



ఏ విద్యార్హత లేకపోయిన C.Th. తో ప్రారంభించి D.D. వరకు చేయవచ్చును.

# ది హెబ్రోన్ ఓపెన్ యూనివర్సిటీ

**THE HEBRON OPEN UNIVERSITY**

(Christian Research and Training Courses)
Govt. Regd. No. 138/06, (Autonomous) India and International USA

**C.Th., B.Th., B.D., M.Div., M.Th., D.D., & Ph.D.,**

ఇంటివద్దనే వుండి ఎవరి పనులు వారు చేసుకుంటూ పోస్ట్ ద్వారా చేయుటకు పైన వివరించిన (కరస్పాండెన్స్ కోర్సులు) కలవు. ఏ బేధంము లేకుండ వారి వారి అర్హతను బట్టి ప్రతి ఒక్కరు తక్కువ ఫీజులతో చేయుటకు అనుకూలమైన బైబిల్ కోర్సులు మరియు మేరేజి లైసెన్స్ అప్లై చేయుటకు కావలసిన అర్హతకు మరియు "ఆర్డినేషన్ సర్టిఫికెట్" కావలసినవారు రూ.100/- లు యం.ఓ. చేసి అప్లికేషన్ ఫారం మరియు వివరములు పొందగలరు.

**127 దేశాలలో గుర్తింపు కలిగిన యూనివర్సిటీ నుండి ఎఫిలియేషన్ కలిగివున్నది.**

వివరములకు : ప్రిన్సిపల్ / కరెస్పాండెంట్, బ్రదర్. **యం.డబ్ల్యు. జోబ్,** B.A., B.D.,
డోర్ నెం.: 17-6-8/1, ఖాదర్ వీధి, పూర్ణానందంపేట, **విజయవాడ-520 003**
**ఫోన్ : 0866-2576167, సెల్ : 9848150167**


**తెలుగు క్రిస్టియన్ హిట్ సాంగ్స్ కొరకు దర్శించండి : www.jeevajalamulu.com**

# క్రిస్టియన్ ఎడిటర్స్ అసోసియేషన్ ఆవిర్భావం

**కాకినాడ** (తూ॥గో॥జిల్లా) : క్రైస్తవ పత్రికలు స్వతంత్రంగా వ్యవహరించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరించాలని రాష్ట్ర క్రైస్తవ పత్రికా సంపాదకుల సదస్సు కోరింది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో క్రైస్తవ పత్రికల వెనుకబాటుతనాన్ని సమీక్షిస్తూ ఈ పరిస్థితుల్లో మార్పు తెచ్చేందుకు క్రైస్తవ పత్రికల యాజమాన్యాలు కృషి చెయ్యాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర మైనారిటీ సంస్థల ద్వారా క్రైస్తవ పత్రికలకు ఆర్థిక సహాయం అందించాలని సమావేశం డిమాండ్ చేసింది. నవంబరు 22వ తేదిన స్థానిక ఏపీఎస్పీ సమీపంలో గల 'రేస్ ఆఫ్ పీస్ వర్షిప్ చర్చి'లో మెస్సీయా వాయిస్ ఎడిటర్ పీజే యిశ్రాయిల్ రాజు అధ్యక్షతన క్రైస్తవ పత్రికా సంపాదకుల సదస్సు జరిగింది. క్రైస్తవ పత్రికలు ఉదుర్కొంటున్న సమస్యలను వివిధ పత్రికల సంపాదకులు వివరించారు. 'క్రిస్టియన్ ఎడిటర్స్ అసోసియేషన్' (సి.ఇ.ఎ) బ్యానర్‌పై ఇక ముందు భవిష్యత్ కార్యక్రమాలు నిర్వహించాలని సంపాదకులు తీర్మానించారు.

సి.ఇ.ఎ కు నూతన కార్యవర్గాన్ని ఈ సమావేశంలో ఎన్నుకున్నారు సి.ఇ.ఎ ప్రెసిడెంట్‌గా తేజో దిక్సూచి ఎడిటర్ వి.జాన్‌పాల్ (విశాఖపట్నం), వైస్ ప్రెసిడెంట్‌గా డిజే మోహన్‌కుమార్ (విజయనగరం, క్రిస్టియన్ వెలుగు), సెక్రటరీగా మెస్సీయా వాయిస్ ఎడిటర్ పీజే యిశ్రాయిల్ రాజు(మండపేట), జాయింట్ సెక్రటరీగా యోక్ పత్రికా సంపాదకులు రెవ. బీహెచ్‌వీ మూర్తిరాజు (కాకినాడ) ట్రెజరర్‌గా బైబిల్ టెలీస్కోప్ పత్రిక సంపాదకులు బ్రదర్ ఏఆర్ మోహన్ మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ఆయా పత్రికల సంపాదకులు ఉన్నారు. కనీసం సి.ఇ.ఎ అయినా మిగతా క్రైస్తవ అసోసియేషన్లకు భిన్నంగా క్రైస్తవ విలువలను కాపాడుతూ ప్రాంతీయ, కల, సంఘ, వర్గ బేధాల్లేకుండా అందరినీ సమ దృష్టితో ప్రేమిస్తూ క్రైస్తవ పత్రికల అభ్యున్నతికి తోడ్పడాలని అంతా ప్రార్థన చేద్దాం.

# హోరువానకు గాలి తుఫానుకు సడలని విశ్వాసం

## ఫలితంగా విజయవంతమైన సభలు

*జోసెఫ్ స్టీఫెన్, ప్రతినిధి, 'క్రైస్తవ సమాజం',*

ఓ ప్రక్క బోరున వర్షం, ఓ ప్రక్క 'జల్' తుఫాను సృష్టిస్తున్న అలజడి. మరో ప్రక్క సువార్త సభల నిర్వహణ కొరకు సుమారు 30 వేల రూపాయిలు అప్పటికే ఖర్చయ్యాయి. వేరొక ప్రక్క అంత తుఫానులోను క్రీస్తు సువార్త సభలు నవంబరు 1,2,3 తేదిలలో ప॥గో॥జిల్లా పాలకొల్లు మునిసిపల్ ఓపెన్ థియేటర్‌లో అంటూ ఆటో ద్వారా మైకు ప్రచారం వర్షంలోను ఆగలేదు. ఇవన్నీ వింటుంటే ఇంత తుఫాన్‌లోను ఈ పాస్టర్‌గారు సభలు ఎలా జరిగిసారా అని ముక్కన వేలేసుకొని ఆశ్చర్యపడేవారు కొందరు. అల్ప విశ్వాసం గల కొందరు సభలు వాయిదా వేస్తే మంచిదని కొందరి సలహాలు. ప్రార్థన చేద్దాం దేవుడు అద్భుతం జరిగిస్తాడని ప్రార్థనా పూర్వక భరోసా ఇచ్చేవారు కొందరు. ఏదేమైనా ప్రార్థనాపూర్వకంగా సభలు జరిగించడానికి తీర్మానించారు పాస్టర్‌గారు, సంఘ పెద్దలు.

గ్రౌండ్ చూస్తే వర్షపు నీటితో చిత్తడిగా మారడంతో ప్రక్కనే ఉన్న లయన్స్ కమ్యూనిటీ హాల్ ఈ సభలకు ప్రత్యామ్నాయ వేదికగా మారింది. నవంబరు 1వ తేది ఉదయం 10 గం॥ల వరకు వర్షం. అక్కడి నుండి తెరుపివ్వడంతో మొదటి రోజు రాత్రి కూడిక విజయవంతం అయ్యింది. మరలా 2వ తేది సాయంత్రం సభ ప్రారంభానికి ముందే వర్షం, గాని సభకు ఆసక్తిగా వచ్చేవారి సంఖ్య తగ్గలేదు. మూడవ రోజుకి అనూహ్య పరిస్థితుల మధ్య తీరం దాటిన తుఫాను. హాలు లోపల, బయట క్రిక్కిరిసిన జనం. దేవుని నామానికే మహిమ కలుగును గాక.

అదండీ చిత్తశుద్ధి, ఆత్మల భారం, ప్రార్థనతో దేవునిపై పూర్తిగా ఆధారపడటం, ఏక మనస్సు వంటివి సమిష్టిగా దేవుని పనిని చేయడానికి కావలసిన లక్షణాలు. అంతేగాని డబ్బు, హోదా, పలుకుబడి, పదవులు కాదు.

వివరాల్లోకి వెళితే పాలకొల్లులో నవంబరు 1,2,3 తేదీలలో క్రీస్తు సువార్త సభలు దేవుని మహిమార్థమై ఆశీర్వాదకరంగా జరిగాయి. 'గాస్పెల్ ప్రేయర్ హౌస్' డైరెక్టర్ పాస్టర్ యం.కరుణాకర్ ఆధ్వర్యంలో 'నిరీక్షణ' టి.వి వర్తమానికులు రెవ. ఎడ్వర్డ్ విలియమ్స్ (బెంగుళూరు) ఈ సభలలో దైవ సందేశాలందించారు.

**సేవకుల సదస్సు :** నవంబరు 2,3 తేదీలలో ఉదయకాలం దైవసేవకుల సదస్సు జరిగింది. ప్రస్తుత క్రైస్తవ సమాజంలో విస్తరిస్తున్న అబద్ధ బోధలు, సిద్ధాంతాలను గూర్చి రెవ. విలియమ్స్ పూర్తి ఆధారాలతో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. మద్యాహ్నం పలు సందేహాలతో అడిగిన ప్రశ్నలకు వాక్య వివరణ ఇచ్చారు. సుమారు 8 మండలాల పరిధిలోని సేవకులు హాజరయ్యారు. ఎటువంటి బహుమానాలు, బ్యాగులు గాని ధనంకాని ఏమీ ఆశించకుండా వాక్యం నేర్చుకోడానికి 200 మందికి పైగా సేవకులు హాజరుకావడం హర్షించదగిన పరిణామం. కొద్దిమంది తప్ప స్థానికంగా పట్టణంలో ఉన్న వాక్యం నేర్చుకోదగిన సేవకులు ఈ సదస్సును వినియోగించుకోకపోవడం కొసమెరుపు.

# గ్రేస్ యుపిఎ ప్రథమ వార్షికోత్సవం

## ఏడాది కాలంలో ఎంతో ఆశీర్వాదకరంగా జరిగిన అనేక కార్యక్రమాలు

**పోలవరం**(ప॥గో॥జిల్లా) : పోలవరం మండలంలో 2009 లక్టోబరు 24న గ్రేస్ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ (గ్రేస్ యుపిఎ) ఆవిర్భావం జరిగింది. ఈ కార్యవర్గం గౌరవ అధ్యక్షులుగా రెవ. ఎ.డేవిడ్ రాజు, అధ్యక్షులు రెవ. బి.జయరాజు, ఉపాధ్యక్షులు పాస్టర్ వి.సింగరాజు, సెక్రటరీ పాస్టర్ ఎస్. వరప్రసాద్, ట్రజరర్ పాస్టర్ ఎన్. సూరిబాబు, జాయింట్ సెక్రటరీ పాస్టర్ జె.డేవిడ్‌రాజు మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా సహో॥ యం.విజయరావు, పాస్టర్ వి. గంగాధరరావు, పాస్టర్ కె. శామ్యూల్ జాన్, పాస్టర్ సిహెచ్ దేవదానం, పాస్టర్ ఇ. డేవిడ్, బ్రదర్ ఇ.సంపతరావు, పాస్టర్ యం.పీటర్, బ్రదర్ ఎస్. ప్రకాశంచే నడిపింపబడుచూ ప్రతి నెల బ్రదర్ యం.ప్రసన్న కుమార్(కాకినాడ)చే వాక్య పరిచర్యలో దైవికంగా బలపరచబడుచున్నారు. 2009 అక్టోబరు నుండి 2010 అక్టోబర్ వరకు అనేక కార్యక్రమాలు ఈ అసోసియేషన్ చేపట్టింది. 2009 సెప్టెంబరు 24న పోలవరం మండలం వాడపల్లి గ్రామంలో పాస్టర్ మోజెస్ చర్చి కాలిపోడంతో ఆ సందర్భంలో మందిరం తిరిగి కట్టుకొనుటకు ఆర్థికంగాను, ఆధ్యాత్మికంగాను అసోసియేషన్ ఎంతో బలపరచింది. అలాగే టీచర్ పి. సుబ్రమణ్యం, శ్రీమతి హేమలత దంపతులచే (కొమ్మిరెడ్డిపాలెం, తూ॥గో॥జిల్లా) వీరి యొక్క ఆర్థిక సాయంతో గ్రేస్ యుపిఎలోని ఆరుగు సైకిళ్ళు లేని సేవకులకు సైకిళ్ళు ఇప్పించడం జరిగింది. అంతే కాకుండా ఎర్రవరం గ్రామంలో ఉచిత నేత్ర వైద్యశిభిరం ఏర్పాటు చెయ్యించి సుమారు 60 మందికి ఉచిత నేత్ర వైద్య పరీక్షలు జరిపించి, మందులు ఇప్పించి, అవసరమైనవారికి ఆపరేషన్లు జరిపించారు. ఇంకా ఎర్రవరంలో సువార్త దండయాత్ర మరియు సభలు గ్రేస్ యుపిఎ ద్వారా జరిపించబడ్డాయి. అందుచేత స్థానిక సంఘం ఉజ్జీవింపబడింది. అనేకులు దేవుని వైపు త్రిప్పబడ్డారు. ముగ్గురు బాప్తీస్మం పొందారు. రాబోయే సంవత్సరంలో దేవుని కొరకు అనేక గొప్ప కార్యాలు జరిగించాలనీ మండల క్షేమాబివృద్ధి కొరకు కృత నిశ్చయంతో ఈ అసోసియేషన్ దేవుని కొరకు పనిచేస్తోందని పాస్టర్ బి.జయరాజు తెలిపారు. ప్రతి నెల రెండవ మంగళవారం అసోసియేషన్ కూడిక జరుగుతోందని, మంచి వాక్యము, సహవాసము కొనసాగుతోందని, ప్రతి ఒక్కరు తమ అసోసియేషన్ కొరకు ప్రార్థించమని వారు కోరారు.

# అధ్యక్షుల లక్షణములు

(I తిమోతి 3:1-7)

## CHARACTERISTICS OF BISHOPS

I Timothy 3 : 1-7



బిషప్ డా॥యేలూరి ఆశీర్వాదం
M.A., B.Ed., D.D.
మేరేజ్ లైసెన్స్

*యేసు క్రీస్తు ఆత్మల కాపరి, అధ్యక్షుడు (I పేతురు 2:25)*

అధ్యక్షుడు Bishop/Overseer ఎలా ఉండాలి? అపో.పౌలు తిమోతి, తీతుకు వ్రాసెను. అధ్యక్షులే కాదు, ప్రతి దైవజనుడు Pastor/Evangelist/Christian Leader or Deacon (పరిచారకుడు), సంఘ పెద్దలు Elders వగైరా అందరు యిలాంటి లక్షణాలు (గుణగణములు) కలిగియుండవలెను. (తీతుకు1:6-9, 2:1-10, తిమోతి 3:8-13). తిమోతి 3:1-7లో అపో॥ పౌలు వ్రాసినవి. అధ్యక్షుడు (బిషప్)గా ఉండగోరువాడు దొడ్డ పని A good work ని ఆశిస్తున్నాడు.

**అధ్యక్షుడు ఎలా ఉండాలి?** (లక్షణములు) :

1. నిందారహితుడు Blameless
2. ఏక పత్నీపురుషుడు The husband of one wife
3. మితానుభవుడు Temperate
4. స్వస్థబుద్ధి గలవాడు Sober minded
5. మర్యాదస్తుడు Good behavior
6. అతిధి ప్రియుడు Hospitable
7. బోధింపదగినవాడు Able to teach
8. మద్యపాని కానివాడు Not given to wine
9. కొట్టువాడుగా వుండనివాడు Not violent
10 సాత్వికుడు Gentle
11. జగడమాడనివాడు Not quarrelsome
12. ధనాపేక్ష లేనివాడు Not greedy for money
13. సంపూర్ణ మాన్యతగలిగినవాడు Not covetous
14. తన పిల్లలను స్వాధీనపరచుకొనువాడు
Having his children in submission with all reverence
15 తనయందు వారిని బాగుగా ఏలువాడు Rules his own house well
16. గర్వాంధుడై అపవాదికి కల్గిన శిక్షావిధికి లోబడరాదు
The snare of the devil
17. క్రొత్తగా చేరినవాడై యుండరాదు
18. సంఘానికి వెలుపటివారిచేత మంచి సాక్ష్యం కలిగియుండాలి
He must have a good testimony

**దైవ పరిచర్యలో సువార్త సేవకులు :**

1. అపొస్తలులు 12 మంది (మత్తయి 10:2-4, మార్కు 13:16-19 లూకా 6:14-16)
2. శిష్యులు 70 మంది ఇతరులు (లూకా 10:1) ప్రభువు ఎన్నుకొనెను
3. ఏడుగురు సంఘ పెద్దలు (అ. కార్య. 6:2-6) వీరిని అపొస్తలులు నియమించిరి.
4. పరిచారకులు Deacons స్త్రీలు, వృద్ధ స్త్రీలు, యౌవన స్త్రీలను గూర్చి వారి పరిచర్యలను గూర్చి అపో. పౌలు తిమోతికి తీతుకు వ్రాసెను.

అధ్యక్షుల లక్షణములు 18 మనం పైన స్పష్టముగ చూశాం. మనం దైవ పరిచర్య చేస్తున్నామా? ఎలాంటి లక్షణాలు కలిగియున్నాం? భళా నమ్మకమైన మంచి దాసులుగ, అర్హమైన పాత్రలుగా వాడబడదాం.

క్రైస్తవ సమాజం
THE CHRISTIAN SOCIETY
సమగ్ర తెలుగు క్రైస్తవ సమాచార వార పత్రిక

మీ ప్రాంతంలో 'క్రైస్తవ సమాజం' పత్రి కను పరిచయం చేయండి.

సంవత్సర చందా రూ.150/-

పత్రిక ఆఫీసు :
11-6-26/1
గాంధీనగర్-2
నర్సాపురం- 534 275
సెల్ : 9963069484

e-mail :
samajam@rediffmail.com,
csamajam@gmail.com
samaajam@yahoomail.com,
samajam@indiatimes.com

ప్రార్థించండి! పాల్గొనండి!! దైవదీవెనలు పొందండి!!!

అందరికీ ఆహ్వానము

యూత్ గాస్పెల్ క్రూసేడ్ - మలకపల్లి నిర్వహించు

పెంతెకోస్తు క్రైస్తవ మహా సభలు

క్రైస్ట్ కమ్స్ గ్రౌండ్స్, మలకపల్లి, తాళ్ళపూడి మం., ప॥గో॥జిల్లా

2011 ఫిబ్రవరి 15,16,17 తేదీలలో

క్రైస్ట్ కమ్స్ క్వయిర్ & ఆర్కెస్ట్రా వారిచే సుమధుర సంగీతంతో కూడి పాటలు

స్వదేశ, విదేశ భక్తులు ప్రసంగించెదరు

దూర ప్రాంతముల నుండి వచ్చువారికి ఉచిత భోజన సదుపాయముల కలవు

ప్రేమతో ఆహ్వానించువారు :
కన్వీనర్: పాస్టర్ సిహెచ్. ఎస్. స్వర్గన్ బాబు
అధ్యక్షులు, యూత్ గాస్పెల్ క్రూసేడ్

# మధుమేహంపై అవగాహన ఉంటే సుఖవంతమైన జీవితం సాధ్యం

## ప్రపంచ మధుమేహ దినోత్సవ వేడుకల్లో డిఐజి మహేష్ భగవత్

**ఏలూరు** (ప॥గో॥జిల్లా) : మధుమేహంపై అవగాహన ఉంటే మనిషి సుఖజీవనం గడపవచ్చని ఏలూరు రేంజి డిఐజి మహేష్ భగవత్ అన్నారు. తన కుటుంబంలో తమ తల్లిదండ్రులతోపాటు తనకూ మధుమేహం ఉందని, దానిని అదుపులో ఉంచుకునే ప్రయత్నాలు ఎప్పటికప్పుడు చేస్తూ మెరుగైన జీవితాన్ని గడుపుతున్నానన్నారు. నవంబరు 14న 'ప్రపంచ మధుమేహ దినం' సందర్భంగా దివంగత బిషప్ జాన్ ములగాడ మెమోరియల్ సిటీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అవగాహన సదస్సులో డిఐజి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న మధుమేహం వ్యాధిపై ప్రజలలో అవగాహన లోపం కారణంగా ఏటా ఎంతమందో ఈ వ్యాధి బారినపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిటీ హెల్త్ సెంటర్ వారు ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ముదావహం అన్నారు. మరో అతిధి ఏలూరు నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చాలా మంది ఈ వ్యాధిని అశ్రద్ధ చేస్తున్నారని, ఉద్యోగాలు చేస్తున్నవారు సహితం పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తున్నారే తప్ప ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకొని వ్యాధి లక్షణాలు తెలుసుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సిటీ హెల్త్ సెంటర్ నిర్వహించిన ఈ అవగాహన సదస్సును ప్రతివారు సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా సిటీ హెల్త్ సెంటర్ నిర్వహకులు మరియు సెయింట్ జోసెఫ్స్ డెంటల్ కాలేజీ కరెస్పాండెంట్ ఫాదర్ బాల డిఐజీని ఘనంగా సత్కరించారు. సిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ మధుమేమ వ్యాధి చికిత్సకు మెరుగైన ఆధునిక వైద్యం అందుబాట్లో ఉంటుందన్నారు. ప్రతివారు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం నగరంలో ఏర్పాటు చేసిన 'గ్లోబల్ వాక్' కార్యక్రమాన్ని డిఐజి మహేష్ భగవత్ గ్యాస్ బెలూన్లు గాల్లోకి వదిలి వాక్‌ను ప్రారంభించారు. ఈ వాక్ నగరంలో ప్రత్యేక అకర్షణగా నిలిచింది. సుమారు ఐదు వందల మంది పాల్గొన్న ఈ వాక్ ఏలూరు పుర వీధుల్లో తిరిగి మధుమేహ వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించారు. ఫాదర్ బాల వచ్చిన అతిధులందరికీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు.

కార్యక్రమంలో హెల్త్ సెంటర్ సిబ్బంది ఫాదర్ అబ్రహాం, డెంటల్ కాలేజీ విద్యార్థులు వైద్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 'యేసే పరిష్కారం' టి.వి. వర్తమానికులు బ్రదర్ కారుపాటి శాంతిసాగర్ సంపూర్ణ సహకారమందించారని ఫాదర్ బాల చెప్పారు. భవిష్యత్తులో సిటీ హెల్త్ సెంటర్ ద్వారా మరిన్ని మంచి కార్యక్రమాలు జరగాలని ప్రార్థన చేద్దాం.

## డిసెంబరు 21న రాజమండ్రి యుసిఎ క్రిస్మస్

'యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్' (యుసిఎ)–రాజమండ్రి ఆధ్వర్యంలో డిసెంబరు 21వ తేదిన స్థానిక ఆనం కళాక్షేత్రంలో క్రిస్మస్ జరగనుంది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మైనారిటీ వెల్ఫేర్ మంత్రివర్యులు, మైనారిటీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ హాజరవ్వనున్నారని యుసిఎ సెక్రటరీ అడ్వకేట్ కె.స్టీవెన్‌సన్ తెలిపారు. జిల్లా నలుమూలల నుండి క్రైస్తవులు, క్రైస్తవ నాయకులు పాల్గొంటున్నారని వెల్లడించారు. వేడుక సందర్భంగా 'క్రిస్మస్ క్రికెట్ కప్ ఇన్విటేషన్ టోర్నమెంట్' 10 జట్లతో జరగనుందని యుసిఎ చైర్మన్ పి.రాజ్‌కుమార్‌బాబు తెలియజేశారు.




## వర్షం కురుస్తున్నా ఘనంగా జరిగిన సదస్సు

*రెవ. రత్నం ఫ్రాన్సిస్, విజయవాడ, కృష్ణా జిల్లా*

**విజయవాడ** అజిత్ సింగ్ నగర్ హెబ్రోను ప్రార్థన మందిరంలో 'ద వే మిషన్' వారిచే గత నెల 30వ తేది శనివారం ఉ॥ 10 గం॥ల నుండి సా॥5 గం॥ల వరకు జరిగిన ఒక్క రోజు దైవ సేవకుల సదస్సులో యుఎస్ఎ బృందం డాన్ షైర్, డేనీ, మైక్, డేవిడ్, ఆండీల ఆంగ్ల ప్రసంగాల్ని బిషప్ ప్రభువరం నన్నెపోగు, పసుమర్తి జాకబ్ కుమార్‌లు తెలుగులోనికి తర్జుమా చేశారు. రాజమండ్రి, నర్సాపురం, మచిలీపట్నం, పిఠాపురం,విజయవాడ,గుంటూరు తదితర ప్రాంతాల నుండి అనేక మంది సేవకులు ఈ సదస్సుకు విచ్చేసారు. మొత్తం 500 మంది హాజరయ్యారు. దగ్గర, దూర ప్రాంతం అనకుండా అందరికీ రూ.100/– చొప్పున ప్రయాణ ఖర్చుల నిమిత్తం రెవ. మాథ్యూస్ అందించారు. ఎడతెరిపి లేని వర్షం కారణంగా భోజనాల దగ్గర మాత్రం జనం కొంత అసౌకర్యానికి గురైనా, సదస్సు మాత్రం ఏ ఆటంకం లేకుండా ఘనంగా జరిగింది.

### బిషప్ అజరయ్య స్కూల్ గ్రౌండ్‌లో

## జీబీఎల్ కృష్ణా జిల్లా క్రిస్టియన్ డైరెక్టరీ ఆవిష్కరణ

కృష్ణా జిల్లా క్రిస్టయన్ డైరెక్టరీని నవంబరు 18వ తేది గురువారం సా॥ 6గం॥లకు జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. రెవ. జోసెఫ్ మోజెస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యుపిఎఫ్ ప్రెసిడెంట్ రెవ.ఎన్ మాథ్యూస్, విసిపిపిఎఫ్ ప్రెసిడెంట్ రెవ.బి. అబ్రహాం,ఎఐసిసి ప్రెసిడెంట్ డా॥యం డబ్ల్యు జోబ్, రెవ.పాల్ బ్రహ్మం, రెవ. దస్తగిరిరెడ్డి, రెవ. విశ్వప్రసాద్, జిబిఎల్ అధినేత మోజెస్ కుర్మా తదితరులు పాల్గొన్నారు. సుమారు 300మంది ఈ కార్యక్రమానికి హాజయ్యారు.

# అధ్వాన్నంగా ఉన్న తాడేపల్లిగూడెం సమాధుల తోట

## పర్యవేక్షణ లోపంతో అడవిలా మారిన వైనం

**తాడేపల్లిగూడెం** (ప॥గో॥జిల్లా) : తాడేపల్లిగూడెం క్రైస్తవ సమాధుల తోట అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని స్థానిక క్రైస్తవ సంఘాలు వాపోతున్నాయి. సరియైన పర్యవేక్షణ లేక పిచ్చి మొక్కలు చెట్లు మొలిచి అడివిలా తయారయ్యిందని గుడ్ ఫ్రైడే, ఈస్టర్ సందర్భాల్లో తప్ప ఇటువైపు చూసే నాధుడు ఎవరూ ఉండరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా నడిబొడ్డున ఉన్న ఈ పట్టణంలో హేమాహేమీల్లాంటి క్రైస్తవ నాయకులు కొలువు తీరి ఉన్నారు. క్రైస్తవ్యంగా పట్టణం కూడా బాగా దీవించబడింది. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంఘాలు దాదాపు ముప్పై పైచిలుకు ఉన్నాయి. ఇంత మంది సేవకులు ఉన్న ఈ పట్టణంలో క్రైస్తవుల మరణానంతరం సమాధి చేసే ప్రాంతం చాలా అధ్వాన్నంగాను, విషసర్పాల నిలయంగాను మారింది. ఊరికి దూరంగా ఉన్న ఈ సమాధుల తోట ప్రక్కనే హిందూ స్మశాన వాటిక ఉంది. దాని పర్యవేక్షణ స్థానిక పురపాలక సంఘం చేస్తుండడంతో చాలా సుందరంగా ఉంటుంది. దానిని ఆనుకునే ఉండే క్రైస్తవ సమాధుల తోట ఏమాత్రం అభివృద్ధికి నోచుకోక సమాధి చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. రాత్రి వేళల్లో ఆకతాయిలు ప్రవేశించి జూదం, తాగుడు తదితర అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా చనిపోయిన వ్యక్తిని సమాధిపెట్టెలో పెట్టుకుని మోసుకు వెళ్ళడానికి సరియైన మార్గమే ఇక్కడ కానరాదు. సమాధి పెట్టెను ముందు హిందూ స్మశాన వాటిలోకి తీసుకువెళ్ళి ఫెన్సింగ్ మీదుగా క్రైస్తవుల సమాధుల తోటలోనికి తీసుకురావలసిన దుస్థితి నెలకొంది. ఇంత జరుగుతున్నా ఐక్య క్రైస్తవ సంఘాలు, పాస్టర్ల సంఘ సహవాసాలు ఏం చేస్తున్నాయో ఎవ్వరికీ తెలియదు. ఈ ప్రాంతం నుండి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రైస్తవ నాయకులున్నారు. ఇతర మతాలవారు వారివారి స్మశాన వాటికలను ఎంతో అభివృద్ధి చేసుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో సమాధుల తోటలు పార్కులను తలపించే విధంగా ఉంటాయి. మరి క్రైస్తవుల సమాధుల విషయంలో ఈ విధానం ఎందుకు ఉండదో ఎవరికీ అర్థంకాని ప్రశ్న. ఇతరులకు అపహాసంగా ఉండకుండా క్రైస్తవ నాయకులు స్పందించి సమాధుల తోట అభివృద్ధికి చర్యలు చేపడితే అటు పట్టణ క్రైస్తవులకే కాక ఇటు ఇతరులకు మార్గదర్శకంగా ఉండాలని పలువురు కోరుతున్నారు. ఏదో పండుగనాడు ముస్తాబు చెయ్యటం కాకుండా మిగతా అన్ని రోజుల్లో దానిపై శ్రద్ధవహిస్తే అందరికీ గౌరవం దక్కుతుంది.

**మీరు పత్రిక సం॥ చందా రెన్యువల్ చేసారా?**

మీరు మీ 'క్రైస్తవ సమాజం' పత్రిక సంవత్సర చందా రెన్యువల్ చెల్లించారా?
లేకపోతే వెంటనే చెల్లించి పత్రిక ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా సహకరించండి.
మీరు చెల్లించే చందాతో మాత్రమే పత్రిక నడిపించబడుతోందని మరువకండి.
సం॥ చందా కేవలం రూ.150/- మాత్రమే

అడ్రస్ : 'క్రైస్తవ సమాజం', 11-6-26/1, గాంధీనగర్-2, నర్సాపురం-534 275




తెలుగు క్రిస్టియన్ హిట్ సాంగ్స్ కొరకు దర్శించండి : www.jeevajalamulu.com

# క్రీస్తు కొరకు ప్రయాసపడుటలోనే నిజమైన ఆనందం

## నర్సాపురం టౌన్ గ్రాండ్ క్రిస్మస్‌లో రెవ. ప్రభుకిరణ్

**నర్సాపురం**(ప॥గో॥జిల్లా) : క్రీస్తు కోసం ప్రయాస పడుటలో నిజమైన ఆనందం, సంతోషం దాగి ఉందని రెవ. టి.ఎ ప్రభు కిరణ్


క్రిస్మస్ సందేశమిస్తున్న రెవ. ప్రభుకిరణ్

అన్నారు. ఏ విధమైన ఆధునిక వాహనాలు, రహదార్లు లేని దినాల్లో 2 వేల సం॥కు పూర్వం క్రీస్తు జన్మను గూర్చి తెలుసుకున్న తూర్పు దేశపు జ్ఞానులు ఆయనను దర్శించడానికి అనేక అష్టకష్టాలు పడి తమ విలువైన కాలాన్ని, ధనాన్ని, సౌఖ్యాన్ని త్యాగం చేసి, చివరికి తమ కుటుంబ బాంధవ్యాలకు కూడా దూరమై సుదూర ప్రయాణం చేసి చివరికి క్రీస్తును కనుగొని అత్యానంద భరితులై తిరిగి వెళ్ళారని, ప్రతి విశ్రాంతి దినాన సునగోగు (యూదుల ప్రార్థన మందిరం)లో చేరి దేవుని ప్రవచనాలను ధ్యానించే మత పెద్దలకు ఈ శుభ వర్తమానం గూర్చి క్షుణ్ణంగా తెలిసినా, వారికి అతి సమీపంలో సంభవించినా వారు క్రీస్తును కనుగొనడంలో విఫలమయ్యారన్నారు. నేడు మన క్రైస్తవుల పరిస్థితి కూడా అలాగే ఉందని దేవుని వాక్యం అంతా తెలిసినా దేవుని కొరకు ప్రయాసపడలేని దౌర్భాగ్యం మనలను ఆవరించి ఉందని, ఈ పరిస్థితి నుండి బయటపడి దేవుని కోసం శ్రమిస్తే మన జీవితాలు, కుటుంబాలు క్రీస్తు అనుగ్రహించే నిజమైన సంతోషాన్ని, ఆనందాన్ని అలనాడు జ్ఞానులు అనుభవించినట్టుగానే అనుభవించగలమన్నారు. వాక్యపు తృష్ణతో మంచి వర్తమానం కొరకు కనిపెట్టుకున్న నర్సాపురం పట్టణ ప్రజలకు దైవజనులు రెవ. ప్రభుకిరణ్ సుమారు యాభై నిమిషాలపాటు అందించిన వర్తమానం విశేషంగా ఆకట్టుకుంది. క్రైస్తవేతరులు సహితం ఎంతో శ్రద్ధగా వాక్యాన్ని విన్నారు.

నర్సాపురం టౌన్ గ్రాండ్ క్రిస్మస్ కమిటీ ఆధ్వర్యంలో డిసెంబరు 4వ తేదిన మునిసిపల్ ఓపెన్ థియేటర్‌లో జరిగిన నర్సాపూర్ టౌన్ గ్రాండ్ క్రిస్మస్‌లో రెవ. ప్రభుకిరణ్ ముఖ్య సందేశకునిగా పాల్గొని క్రిస్మస్ సందేశమందించారు. స్థానిక క్రీస్తు లూథరన్ చర్చి పాస్టర్ రెవ.డి.యల్. ఫినెహాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ కొయ్యే మోసేన్‌రాజు ముఖ్య అతిధిగా పాల్గొని నర్సాపురం పట్టణంలో ఇంత ఘనంగా క్రిస్మస్ ఏర్పాటు చేసిన కమిటీ వారిని అభినందించారు. నర్సాపురం తహసిల్దార్ డి.రాజు మాట్లాడుతూ పట్టణ క్రైస్తవులంతా ఐకమత్యంగా ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ డి.ఎస్.ఎస్ ప్రసాదరావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆర్.బాల సూర్యనారాయణ రాజు(పి.డి.రాజు), పట్టణ క్రైస్తవ ప్రముఖులు డా॥ కె.విల్సన్, రెవ. పి.సజీవరావు, రెవ. బి.సామ్యేల్ జాన్, పాస్టర్ టి.క్రిస్టియన్‌రాజు, బ్రదర్. సి.జ్ఞానప్రకాష్, పాస్టర్ ఎస్.కడలయ్య, పాస్టర్ కె.మోజెస్, బ్రదర్.ఫిన్నీ జోసెఫ్ బీర, బ్రదర్. డి.దేవరాజు, బి.ఆనందరాజు తదితరులు శుభాకాంక్షలందించారు. ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా గౌరవాధ్యక్షులు బ్రదర్ జాన్సన్ మేడిది క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలందించారు. ఎస్‌డిఎ స్కూల్ వారు ప్రత్యేక గీతాన్ని ఆలపిస్తుండగా రూత్, సెయింట్ థెరిస్సా, విజన్ ఒకేషనల్ కాలేజీల కరెస్పాండెంట్స్ ఎస్.మణిరత్నరాజు, యం.మోజెస్, యం.సి.బి.బాబ్జి క్యేండిల్ సర్వీస్ చేపట్టారు.

ప్రముఖ రచయిత,సంగీత దర్శకులు, గాయకులు బ్రదర్ ఏఆర్ స్టీవెన్‌సన్ మరియు సింఫోనీ బృందం(హైదరాబాద్) తమ సుమధుర గానాలతో ప్రజలను ఉర్రూతలూగించారు.తమదైన శైలిలో అందించిన కమనీయ సంగీత గానామృతం ప్రజలను విశేషంగా ఆకట్టుకుని కార్యక్రమానికి తలమానికంగా నిలిచింది. చేరివచ్చిన ప్రజలు చలిని మైమరిచేలా చేసింది.

తొలుత సభకు ప్రముఖ న్యాయవాది నర్సాపురం ఎఐసిసి కన్వినర్ సహో॥ నల్లిమిల్లి జోసెఫ్ సభకు ఆహ్వానం పలికి అతిధులను వేదికపైకి ఆహ్వానించారు. ఎఐసిసి ప్రెసిడెంట్ మరియు ఫెయిత్ చర్చి పాస్టర్ అపో॥ కె.ఏలియారాజు, సభను ప్రార్థనతో ప్రారంభించారు. పట్టణంలోని అన్ని సంఘాలు సంస్థలకు చెందిన చిన్నారులు, యువతీయువకులు తమ ప్రత్యేక కార్యక్రమాలను ప్రదర్శించారు.

క్రిస్మస్ ఏర్పాట్లు తొలుత ఆలిండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఎఐసిసి) ఆధ్వర్యంలో ప్రారంభమైనప్పటికీ పట్టణంలో నెలకొన్న కొన్ని దురదృష్టకర పరిణామాలు, అనైక్యతకు దారితీసిన కొంతమంది స్వార్థపరుల కార్యకలాపాల దృష్ట్యా ఎఐసిసి కమిటీ క్రీస్తు ప్రేమలో వెనుకకు తగ్గి పట్టణ క్రైస్తవుల ఐక్యతకు, క్రైస్తవ యువతకు ప్రాధాన్యతనిచ్చి ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపించడంతో నర్సాపురం పట్టణ హోదాకు తగ్గట్టుగా ఏ విధమైన అదనపు ఆకర్షణలు, గలిబిలి లేకుండా ఓ క్రమమైన పద్ధతిలో అన్ని సంఘాలు, సంస్థల పాలుపంపులతో ఎంతో హూందాగా క్రిస్మస్ జరిగిందని, ఏ విధమైన లోకసంబంధ ఆకర్షణలు లేకపోయినా ప్రజలు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా తరలి రావడం గొప్ప విషయమని ప్రజలు చెప్పుకోవడం గమనార్హం.

క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న బ్రదర్ జాన్సన్ మేడిది, డా॥ కె.విల్సన్ మరియు క్రిస్మస్ కమిటీ


ఈ క్రిస్మస్ విజయవంతం కావడానికి కృషినవారు అనేక మంది ఉండగా వారిలో ప్రముఖ పాత్ర వహించినవారు సహో॥ నల్లిమిల్లి జోసెఫ్, బ్రదర్. వై.జాన్ కుమార్, డా॥ జి.సుగుణరావు, బ్రదర్ వంగలపూడి జక్కరయ్య, పాస్టర్ వై.రూబేన్, బ్రదర్.ఫిన్ని జోసెఫ్ బీర తదితరులున్నారు.

# స్వస్థత కూటాన్ని తలపించిన ఐక్య క్రిస్మస్

## జయసుధ రాకపోవడంతో నిరాశ చెందిన పట్టణ ప్రజలు

**నర్సాపురం**(ప॥గో॥జిల్లా) : 'ఐక్య క్రిస్మస్ వేడుక' డిసెంబరు 2వ తేదిన మున్సిపల్ ఓపెన్ థియేటర్‌లో ఘనంగా జరిగింది. ఈ క్రిస్మస్‌కు ముఖ్య అతిధిగా ప్రముఖ సినీనటి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి జయసుధ వస్తున్నారన్న ప్రచారం నిర్వహకులు ముమ్మరంగా చేయడంతో ముఖ్యంగా క్రైస్తవేతరులు ఎంతో ఆశతో అధిక సంఖ్యలో తరలి వచ్చారు. అయితే సభకు జయసుధ రావడం లేదని ఆలస్యంగా తెలుసుకున్న ప్రజలు అంతే వేగంగా నిరాశతో వెనుదిరిగారు. క్రిస్మస్‌కు ముఖ్య ప్రసంగికులుగా విచ్చేసిన డా॥ పి.జె. స్టీఫెన్‌పాల్ ఓ ప్రక్క ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెరపై వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్వస్థత సభలలో జరిగిన తమ స్వస్థత ఘటనలను అడ్వర్టైజ్‌మెంట్‌గా ప్రదర్శిస్తూ మరో ప్రక్క తనదైన శైలిలో గంటా నలభై నిమిషాలపాటు సందేశమిచ్చారు. స్వస్థత కూటాన్ని మరిపించే విధంగా సాగిన ఈయన ప్రసంగంలో క్రిస్మస్ సందేశం కొరవడిందని అనేక మంది స్థానిక దైవజనులు చెప్పుకున్నారు. ఓ ప్రక్క తెరపై ఆయన ప్రకటనలు ప్రదర్శిస్తూ మరో ప్రక్క వాక్యం ప్రకటించడం ప్రజలకు ఇబ్బంది కలిగిందని అనేక మంది వాపోయారు. ఏ రూపంగా నైతేనేమి ప్రజలు అంత అధిక సంఖ్యలో వచ్చి నందుకు వ్యక్తి ప్రదర్శనలు కాకుండా సువార్త అందించి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ప్రజలు ఎంత మంది వచ్చారన్నది ప్రాముఖ్యం కాదు, గాని వారికి మనమిచ్చిన సందేశం ఏమిటన్నదే ముఖ్యమని వారంటున్నారు. ఈ నెల ఆగితే మనకు స్వస్థత కూటాలకు ఏ లోటూ ఉండదు, గడియ గడియకీ ఎక్కడో అక్కడ భారీ ఎత్తున ఈ స్వస్థత సభలు జరుగుతూనే ఉంటాయి. కనీసం సంవత్సరంలో ఒక్కసారి వచ్చే ఈ ప్రత్యేక సందర్భంలోనైనా క్రిస్మస్ అంటే అది కేవలం క్రైస్తవుల పండగే కాదని అది అందరికీ సంబంధించినదని బోధకులు 'వాక్యం' ద్వారా చెప్పగలిగితే బాగుంటుందంటున్నారు.

# కుష్ఠురోగులకు అన్నదానం, ఆర్థిక సహాయం

*పాస్టర్ పులి ప్రకాశ్, ప్రతినిధి 'క్రైస్తవ సమాజం' శంఖవరం, తూ॥గో॥జిల్లా*

**శంఖవరం** (తూ॥గో॥జిల్లా) : రౌతులపూడి మండలం, రౌతులపూడి గ్రామంలో పాస్టర్


కుష్ఠు రోగులకు అన్నదానం చేస్తున్న పాస్టర్ యాదగిరి కుమార్

వై.కుమార్ నవంబర్ 14వ తేదిన జరిగిన ఒక సాంఘిక సేవా కార్యక్రమంలో సుమారు 100 మందికి పైగా కుష్ఠురోగులకు అన్నదానం చేసి, వారికి ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా డా॥ పి.సుధాకర్ (డైరెక్టర్, సిఎల్ఎమ్) మరియు సిస్టర్ రీటా & టీమ్ (ఆస్ట్రేలియా వారు పాల్గొన్నారు. స్థానిక పాస్టర్ వై.కుమార్ అనేక భవిష్యత్ ప్రణాళి కలు కలిగి దేవుని మహిమార్థమై కుష్ఠురోగులకు ప్రతిరోజు అన్నదానం, వైద్య శిబిరం, విధవరాండ్రకు కుట్టు మిషన్లు పంపిణీ చెయ్యాలనే సంకల్పంతో ఉన్నారు. రౌతులపూడిలో ప్రతి నెల జరిగే ఈ సేవా కార్యక్రమంలో తమ హస్తాలు కలిపి సహకరించాలను కునేవారు పాస్టర్ వై.కుమార్ (సెల్ : 9849318504)ను సంప్రదించవచ్చు. నెలకొక్క సారి జరిగే ఈ కార్యక్రమం ప్రతిరోజు జరిగేటట్లు ప్రభువు కృప చూపాలని ప్రతి ఒక్కరు ప్రార్థించవలసినదిగా పాస్టర్ కుమార్ కోరారు.

# ఓయన్‌జిసిలో ప్రతిష్టాత్మకంగా జరిగిన క్రిస్మస్ వేడుకలు

**నర్సాపురం**(ప॥గో॥జిల్లా) : పాపము వలన చుట్టుకున్న మరణ బంధకాల నుండి మానవుణ్ణి రక్షించి జీవములోనికి దాటించడా


క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న మేనేజర్ సంజయ్ కుమార్ మరియు అధికారులు, దైవజనులు

నికి దేవాదిదేవుడు భువిపై జన్మించడమే క్రిస్మస్. ఆయనను ఆశ్రయించి, ఆయనయందు విశ్వాసముంచి, ఆయన మాట ప్రకారం ఎవరైతే జీవిస్తారో వారి జీవితాలలో నిత్యము ఈ క్రిస్మస్ జరుగుతుందని ప్రముఖ ప్రసంగికులు డా॥ యం.సి. న్యూటన్ బాబు తన సందేశంలో పేర్కొన్నారు. డిసెంబరు 7వ తేది సాయంత్రం స్థానిక టెంపుల్ ల్యాండ్ 'ఆయిల్&నేచురల్ గ్యాస్ కమిషన్' (ఓఎన్‌జిసి) ఫైర్ సెక్షన్ ప్రాంగణంలో జరిగిన క్రిస్మస్‌లో ఆయన క్రిస్మస్ సందేశమందించారు.

మరణపు అంచుల్లో కొట్టుమిట్టాడుతున్న మానవునికి క్రిస్మస్ ఒక నిత్యజీవపు నిరీక్షణను తెచ్చిందని ప్రభువైన యేసు క్రీస్తు జననం మానవ కోటికి నిజమైన శుభ సందేశమని క్రీస్తు హృదయాలలో జన్మింపనిస్తే ఆ శుభ సందేశ ఫలితమైన నిత్యజీవం, శాంతి, సమాధానం ప్రతి ఒక్కరి సొంతమౌతుందని ప్రత్యేక ఆహ్వానితులు కార్బెట్ స్కూల్ డైరెక్టర్ సిహెచ్ జె.వి.ప్రకాష్ తమ ఆంగ్ల సందేశంలో వివరించారు. అనంతరం నితిన్ అలెక్స్, బ్రదర్ బి.శివాజీ, ఓఎన్‌జిసి ఎస్.సి. యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎ.సత్యనారాయణ, సి.వి.ఎస్ రావు, కె.సి.హెచ్ శివాజీ, 'క్రైస్తవ సమాజం' పత్రిక ఎడిటర్ వి.శ్యామ్ సుధాకర్ తదితరులు శుభాకాంక్షలందించారు.

ముఖ్య అతిధిగా పాల్గొన్న ఓఎన్‌జిసి టెంపుల్ ల్యాండ్ మేనేజర్ సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేసి శాంతికి చిహ్నమైన తెల్ల పావురాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ఈ కేక్ కటింగ్ కార్యక్రమంలో అతిధులుగా పాల్గొన్న ఓఎన్‌జిసి అన్ని శాఖల అధికారులు మరియు డా॥ యం.న్యూటన్‌బాబు, సిహెచ్.జె.వి. ప్రకాష్, బ్రదర్ వి.శ్యాం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పేదలకు వస్త్రాలను సంజయ్ చేతులమీదుగా అంజేశారు.

కార్యక్రమంలో ప్రముఖ సువార్త గాయని శ్రీమతి విజయ సుధాకర్ తెలుగులో క్రిస్మస్ గీతాలు ఆలపించగా, ఓఎన్‌జిసి పిటివైఎస్ ఇంచార్జ్ మనిష్ అగర్వాల్ హిందీలో పాటలు పాడి అందరినీ ఆనందింపజేశారు. స్థానిక బేతనీ చాపెల్ చిన్నారుల నృత్య గీతికలు విశేషంగా ఆకట్టుకున్నాయి. బేబి సిరీష & షారోన్, కుమారి హోని, మోని


పేదలకు వస్త్రాలు బహూకరిస్తున్న సంజయ్ కుమార్

స్ఫూర్తిక, కుమారి దీప్తి శారా సుకుమార్, వంశి,ఛాందిని, సిరీష, షారోన్, హోని, మోని, బ్యూటీ తదితరుల అభినయ గీతాలు, పల్లవులు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తొలుత సీనియర్ ఫైర్ ఆఫీసర్ ధీరేంద్ర ఎ. గైక్వార్డ్ ప్రారంభోపన్యాసం చేసి వేదికపైకి అతిధులను ఆహ్వానించగా మరో సీనియర్ ఫైర్ ఆఫీసర్ అక్షయ్ ఎన్. వార్కే సభకు అధ్యక్షత వహించి నడిపించారు.

కార్యక్రమంలో ఫైర్ సెక్షన్ నుండి ఓసూరి సురేష్ కుమార్, కె. జాన్ ఫ్రెడ్రిక్, గెద్దం ఆనంద్ పీటర్, వి.వి.ప్రకాష్, వి. హరి బాబు, ఎస్.విజయ కుమార్, జె.ఆర్ బాబు, ఆర్బీఎన్నారెన్ సింగమ్ తదితరులు వాక్యం చదువుటలోను ప్రార్థించుటలోను పాలివారయ్యారు. యం.డి సగీర్ వందన సమర్పణ చేయగా పాస్టర్ డి.సైమన్ ప్రార్థనతో కార్యక్రమం ముగిసింది. హోరువానలో సహితం ఈ క్రిస్మస్ ఎంతో ఆనందోత్సాహాలతో జరిగింది.

● పవర్ ఆఫ్ కీర్తన 133

# కూల్చివేతకు గురైన చర్చి నిర్మాణం పూర్తి

## ఘనంగా ప్రారంభోత్సవం

**పల్లపు చామవరం**(రౌతులపూడి మం., తూ॥గో॥జిల్లా): గ్రామంలో ఒక సామాజిక వర్గానికి చెందినవారు ఒక మతోన్మాద గుంపు నాయకుని అండతో నిర్మాణంలో ఉన్న చర్చిని దౌర్జన్యంగా కూల్చివేయడానికి ప్రయత్నించడంతో స్థానిక మండలం మరియు తూర్పుగోదావరి జిల్లాలోని క్రైస్తవ నాయకుల జోక్యంచేసుకోగా పోలీసులు వారిపై కేసు నమోదు చేయడమే కాకుండా ఇరవై ఐదు వేల రూపాయిలు నష్టపరిహారంగా చర్చి పాస్టరు పోతు ఇస్సాకుకు ఇప్పించారు. గతంలో ఈ సంఘటనను 'క్రైస్తవ సమాజం' వెలుగులోనికి తెచ్చినమాట పాఠకులకు గుర్తుండే ఉంటుంది.

అయితే అనేక వ్యతిరేకతల నడుమ ఇక్కడ ఆలయ నిర్మాణం పూర్తి కావడమే కాకుండా గత నెల 25వ తేదిన నూతన భవనం ఘనంగా ప్రారంభించబడింది. తుని నుండి ప్రముఖ క్రైస్తవ నాయకులు, ప్రముఖ సేవా సంస్థ 'నాసా' అధ్యక్షులు ప్రేమదాస (తుని)ఈ ఆలయ భవనాన్ని ప్రారంభించారు. 'సమత' ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. యోహాను (తుని) వాక్యోపదేశం చేశారు. 'ఇవాంజిల్ మినిస్ట్రీస్ అసోసియేషన్' అధినేత రెవ. రాజబాబు వై. మార్గదర్శి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శంఖవరం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ బీర జయరాజు శుభాకాంక్షలు తెలిపారు. రౌతులపూడి పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ. సిహెచ్. విజయబాబు ప్రార్థనతో కార్యక్రమం ముగిసింది. చుట్టు ప్రక్కల మండలాల నుండి అనేక మంది దైవజనులు, క్రైస్తవ నాయకులు, విశ్వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొని దేవుని మహిమపరిచారు. ఈ సంఘం ద్వారా ఈ ప్రాంతమంతా సువార్త ప్రకటించబడునట్లును, వ్యతిరేకతలన్నీ తొలగి సంపూర్ణ శాంతి సమాధానాలు ఈ ప్రాంతంలో నెలకొనునట్లును ప్రార్థనచేద్దాం.

# జగన్‌కు అండగా నిలుస్తాం: దళిత, దళిత క్రైస్తవ సంఘాలు

రెండు సార్లు తనదైన శైలిలో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ మన రాష్ట్రంలో చేకూర్చిపెట్టి, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభు



విలేఖరుల సమావేశంలో రెవ. జోసెఫ్‌రాజు

త్వం ఏర్పడడానికి రాష్ట్రం తరపున ఎంతో కృషిచేసి కాంగ్రెస్ పార్టీపై అపారమైన గౌరవ భావాన్ని ప్రజల్లో కలిగించిన దివంగత నేత డా॥ వైయస్ రాజశేఖరరెడ్డి మరణానంతరం ఆయన కుటుంబ సభ్యుకు కాంగ్రెస్ పార్టీ అన్యాయంచేసిందని జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ. జోసెఫ్ రాజు కొమానపల్లి అన్నారు. దళిత, దళిత క్రైస్తవులంతా కాంగ్రెస్ పార్టీ పట్ల ఇంత వరకు ఎంతో గౌరవ భావంతో ఉన్నారని దివంగత నేత కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని బట్టి తాము తీవ్ర మనస్తాపానికి గురయ్యామని, ఇప్పుడు తామంతా వైయస్ జగన్‌కు అండగా నిలుస్తామన్నారు.

అంతమాత్రమే కాకుండా డా॥ వైయస్ రాజశేఖరరెడ్డి మైనారిటీ క్రైస్తవులకు ప్రవేశ పెట్టిన పథకాలన్నీ ఒక్కటొక్కటిగా నీరుగారి పోతున్నాయని, కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉన్నందుకు తమకు కూడా ఏమాత్రం న్యాయం జరగలేదన్నారు. దివంగత నేత క్రైస్తవుల కష్టా లను పట్టించుకొని తమ కొరకు ప్రవేశపెట్టిన మైనారిటీ విభాగం ప్రస్తుతం నిర్వీర్యానికి సిద్ధంగా ఉందన్నారు.

అందుకే తమను పట్టించుకున్న నేత దివంగత రాజశేఖరరెడ్డి తనయుడు వైయస్ జగన్మోహనరెడ్డికి తాము మద్దతివ్వడానికి ముందుకొచ్చినట్లు శుక్రవారం ఉదయం నర్సాపురం రాయపేటలోని బెరాకా జూనియర్ కాలేజిలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో జోసెఫ్ రాజు తెలిపారు.

ఈ సమేవేశంలో ఆయనతోబాటు బ్రదర్ డి.దేవరాజు, సహో॥ఎస్‌బి బాస్కరరావు, బి.ఆనందరాజు, నన్నేటి ఆశీర్వాదం, రెవ. టి.రోనాల్డ్ రాజబాబు, అపో॥ కె. ఏలియారాజు, బి.శ్యాంసన్ రాజు, కె.సాల్మన్‌రాజు, డా॥ జి.సుగుణరావు, వి.జక్కరయ్య ఇంకా ఎందరో దళిత, దళిత క్రైస్తవ సంఘాల నాయకులు, యువజన నేతలు ఉన్నారు. సమావేశ అనంతరం జగన్‌కు మద్దతు తెలుపుతూ పెద్ద ఎత్తున వీరంతా నినాదాలు చేశారు.


రెవ. జోసెఫ్‌రాజుతో బాటు జగన్‌కు మద్దతు తెలుపుతున్న అపో॥ కె.ఏలియారాజు, రెవ. కె. సోల్మన్‌రాజు, యం.మోజెస్, వి.జక్కరయ్య, బి.ఆనందరాజు, ఎన్.ఆశీర్వాదం, డి.దేవరాజు, ఈ.జాషువ, జాన్ గంటా, డా॥ జి.సుగుణరావు తదితరులు

































Publisher & Owner **Vepuri Sam Sudhakar,** Printer Ponnapalli Srinivasa Rao, Printed at Creative Services, D. No. 1-1-55/3, Upstairs, Opp SBI, Narsapur-534 275, W. G. Dt., A. P. Published at 11-6-26/1, Gandhi Nagar-2, Narsapur-534 275, W. G. Dt., A. P., Editor **Vepuri Sam Sudhakar (Cell : 9963069484)**

